

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ సంబరు

98497 07349, 9966880770

సంపుటి : 02 సంచిక : 285 గుంటూరు మంగళవారం 30- 06 - 2026 పేజీలు : 4 వెల. 2/-

# ఎల్‌నినో గండం... అన్నదాతకు అండ

- ప్రాంతం, నేలను బట్టి సాగు సూచనలు
- ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ బృందం 'ఎల్‌నినో.. క్రాప్ ప్లానింగ్'

**క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్** రాష్ట్రంలో ఖరీఫ్ సాగు ముంగిట నిలిచిన రైతులకు వాతావరణ మార్పులు సవాల్ విసురుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ అంతటా 'ఎల్‌నినో' గండం కమ్ముకునే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. రుతుపవనాలు ఆలస్యంగా రావడం, వర్షాల్లో తీవ్ర అస్థిరత వల్ల సుదీర్ఘ బెట్ట పరిస్థితులు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు దారి చూపేందుకు గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఆంగ్రు) నడుం బిగించింది. కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థతో కలిసి, వర్షాభావ ముప్పు ఉన్న మండలాల కోసం ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు పాటించాల్సిన ప్రత్యేక పంట ప్రణాళికలను వర్సిటీ ఉపకులపతి డాక్టర్ పాలడుగు వెంకట సత్యనారాయణ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం సిద్ధం చేసింది. ప్రాంతీయ వాతావరణం, నేలల స్వభావం, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ రకాల ఆధారంగా 'ఎల్‌నినో అండ్ క్రాప్ ప్లానింగ్' పేరిట ఈ మార్గదర్శకాలు రూపొందించింది. వాతావరణం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని ప్రస్తుత పరిస్థితుల్లో పాత పద్ధతుల్లోనే సాగు చేసి నష్టపోవద్దని, వర్సిటీ సూచించిన అంతర పంటల విధానాలు, తక్కువ కాలపరిమితి గల ప్రత్యామ్నాయ రకాలను ఎంచుకొని ఎల్‌నినో వంటి కరువు పరిస్థితులను దీటుగా ఎదుర్కోవాలని సూచించింది. ఈ నెలాఖరున ఐఎండీ ఇచ్చే తుది అంచనాల ఆధారంగా రైతులకు మరిన్ని అప్‌డేట్స్ అందిస్తామని వర్సిటీ వీసీ డాక్టర్ పీవీ సత్యనారాయణ తెలిపారు. రైతులు వర్షాల కోసం ఎదురుచూసి సమయం వృథా చేసుకోకుండా, తమ ప్రాంతాల్లోని నేల స్వభావాన్ని బట్టి నెలాఖరులోగా తాము సూచించిన పంటల్లో మేలైన రకాలను ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఆయా జిల్లాలో సాగు చేయాల్సిన పంటలను వెల్లడించారు.

## శ్రీకాకుళం, విజయనగరం

వర్షాధార ఎర్ర, నల్ల నేలల్లో మొక్కజొన్న, రాగి, వేరుశనగ, జనుము, పెసర, నేరుగా విత్తే వరి అనుకూలం. వరిలో ఆర్ జీ ఎల్ 2537, ఎంటీయు 1262, ఎంటీయు 1224, ఎంటీయు 1121, ఎంటీయు 1061, బీపీటీ 5204, ఎంటీయు 1318 రకాలు. వేరుశనగలో విశిష్ట, కే-9 రకాలు.

## విశాఖ, అనకాపల్లి, గిరిజన ప్రాంతాలు

ఎర్ర నేలల్లో నువ్వులు, సజ్జ, వేరుశనగ, చెరకు, పెసర, మినుము, కంది, కొర్ర, సామ పంటలు వేసుకోవచ్చు. నల్ల నేలల్లో సజ్జ, వేరుశనగ, మొక్కజొన్న, మినుము, కంది, రాగి. మినుముకు ఎల్‌బీజీ 904, ఎల్‌బీజీ 932 కందికి ఎల్‌ఆర్‌జీ 52, ఎల్‌ఆర్‌జీ 105 రకాలు అనుకూలం.

## తూర్పు, పశ్చిమ, కాకినాడ, ఏలూరు, కోనసీమ, పోలవరం

ఎర్ర నేలల్లో మొక్కజొన్న, రాగి... నల్ల నేలల్లో వరి. వరిలో ఎంటీయూ 7029, 1061, 1121, 1318, 1224, బీపీటీ 5204, ఎంసీఎం 103 రకాలు.

## కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్

ఎర్ర నేలల్లో పత్తి, మొక్కజొన్న, కంది. నల్ల నేలల్లో వరి, పత్తి, కంది, పెసర. వరిలో బీపీటీ 5204, ఎంటీయు 1318, ఎంటీయు 1282, ఎంటీయు1426 రకాలు.



## బాపట్ల, పల్నాడు, ప్రకాశం

మొక్కజొన్న, మినుము, పెసర, పత్తి, కంది, వేరుశనగ అనుకూలం. నల్ల నేలల్లో పత్తి-కంది అంతరపంటగా వేసుకోవచ్చు. పెసరలో ఎల్‌జీజీ 607, డబ్ల్యూజీజీ 42 కందిలో పీఆర్‌జీ 176 రకాలు శ్రేష్ఠం.

## రాయలసీమ, నెల్లూరు

ఎర్ర నేలల్లో వేరుశనగంకంది/ఆముదం (7:1), సజ్జ, రాగి, కొర్ర, టొమాటో, మిరప, మేత జొన్న. నల్ల నేలల్లో పత్తి, కంది, జొన్న, పొద్దుతిరుగుడు, పెసర, పత్తింకంది. వేరుశనగలో కదిరి లేపాక్షి, నారాయణి, ధరణి, విశిష్ట రకాలు కొర్రలో గరుడ, సూర్యనంది, రేనాడు రకాలు.

## నాణ్యమైన విత్తనాలు

రైతులకు నమ్మకమైన, మొలక శాతం బాగుండే విత్తనాలను అందించేందుకు వర్సిటీ అనుబంధ పరిశోధనా స్థానాలు (ఆర్ఏఆర్ఎస్), కృషి విజ్ఞాన కేంద్రాలు (కేవీకే) విత్తనాలను సిద్ధం చేశాయి. వరి విత్తనాలు ఆర్ఏఆర్ఎస్ మారుటేరు, అనకాపల్లి, నంద్యాల ఏఆర్ఎస్ రాగోలు, మచిలీపట్నం, బాపట్ల, నెల్లూరు, రెడ్డిపల్లి, ఉటుకూరు కేవీకే ఆమదాల వలస, ఉండి, ఘంటసాల కేంద్రాల్లో లభిస్తాయి. వేరుశనగ విత్తనాలు ఏఆర్ఎస్ కదిరి, అనంతపురం, ఆర్ఏఆర్ఎస్ తిరుపతిలో అందుబాటులో ఉన్నాయి. పప్పుధాన్యాలు (కంది, పెసర, మినుము) గుంటూరు లాం ఫార్మ్ (ఆర్ఏఆర్ఎస్), ఆర్ఏఆర్ఎస్ తిరుపతితో పాటు ఆమదాలవలస, రెడ్డిపల్లి, యాగంటిపల్లి, కలికిరి కేవీకేల్లో లభ్యమవుతాయని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ వర్సిటీ వీసీ, డాక్టర్ పీవీ సత్యనారాయణ వెల్లడించారు. అలాగే ప్రతి నాలుగేళ్లకొకసారి వస్తున్న ఎల్‌నినో పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయాని (ఆంగ్రు)కి అపార అనుభవం ఉంది. ఇప్పుడు కూడా అన్ని శాఖల సమీక్ష నివేదిక ఆధారంగా, సమన్వయంతో రూపొందించిన ప్రత్యామ్నాయ పద్ధతులను రైతులు అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వర్సిటీ శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు.

# రియల్ లైఫ్ 'బ్యాట్‌మ్యాన్'..

- దొంగలను వేటాడి, స్తంభాలకు కట్టేస్తున్న ముసుగు వీరుడు!



**క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్** సినిమాల్లో ముసుగు వేసుకుని వచ్చి నేరస్థులను నడిరోడ్డుపై శిక్షించే 'బ్యాట్‌మ్యాన్' పాత్రను మనం చూసే ఉంటాం. ఇప్పుడు సరిగ్గా అలాంటి వరుస ఘటనలే మెక్సికోలో నిజంగా జరుగుతున్నాయి. బైక్ దొంగతనాలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న దొంగలను వేటాడి, వారిని నడిరోడ్డుపై కరెంట్ స్తంభాలకు డక్ టేప్‌తో కట్టేస్తున్న ఓ అపరిచిత వ్యక్తి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాడు. సోషల్ మీడియాలో అతడిని నెటిజన్లు 'మెక్సికన్ బ్యాట్‌మ్యాన్', 'బ్యాట్‌మ్యాన్ ఆఫ్ లాగోస్ డి మోరెనో' అని పిలుస్తున్నారు. అయితే, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఈ ముసుగు వీరుడిని పట్టుకోవడానికి స్థానిక పోలీసులు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు.

### స్తంభాలకు టేపులతో.. ముఖాలపై పిల్లి మీసాలతో..!

మెక్సికోలోని జలిస్కో రాష్ట్రంలో ఉన్న లాగోస్ డి మోరెనో మున్సిపాలిటీలో జూన్ 13 నుంచి ఈ విచిత్ర సంఘటనలు మొదలయ్యాయి. కేవలం 10 రోజుల వ్యవధిలోనే ఇలాంటివి కనీసం ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ 'బ్యాట్‌మ్యాన్' అర్ధరాత్రి వేళల్లో ఒంటరిగా తిరుగుతూ బైక్ దొంగలను పట్టుకుంటున్నాడు. వారిని చితకబాది, రోడ్డు పక్కన ఉండే విద్యుత్ స్తంభాలకు డక్ టేపులతో కదలకుండా కట్టేస్తున్నాడు. అంతటితో ఆగకుండా వారు దొంగిలించిన బైక్‌లను కూడా వారి పక్కనే ఉంచేసి వెళ్తున్నాడు. అంతేకాదు, ఆ దొంగల ముఖాలపై స్కెచ్ పెన్నులతో పిల్లి మీసాలు, గడ్డాలు గీసి, వారి నుదిటిపై స్పానిష్ భాషలో 'రటెరో'(దొంగ) అని రాస్తున్నాడు. ఒక ఘటనలోనైతే ఇద్దరు దొంగలను కలిపి ఒకే స్తంభానికి కట్టేసి, వారి తలపైన గులాబీ రంగులో ఓ వార్నింగ్ బోర్డ్ కూడా పెట్టాడు.

### రంగంలోకి దిగిన పోలీసులు

ఈ ఘటనలపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్తంభాలకు ఉన్న దొంగలను విడిపించి, గాయాలైన వారికి చికిత్స అందిస్తున్నారు. అయితే, చట్టప్రకారం పోలీసులు వీరిని దొంగలుగా కాకుండా.. దాడికి గురైన బాధితులుగా పరిగణిస్తుండటం గమనార్హం.

స్థానిక భద్రతా కార్యదర్శి జువాన్ పాబ్లో హెర్నాండెజ్ మాట్లాడుతూ.. ఈ దాడులకు పాల్పడుతున్న వ్యక్తి కోసం తాము ముమ్మరంగా గాలిస్తున్నామని తెలిపారు. ఈ దాడులకు ఉపయోగించిన రెండు వాహనాలను ఇప్పటికే గుర్తించామని, ఇది ఒకే వ్యక్తి చేస్తున్న పనా లేక ఏదైనా గ్రూప్ చేస్తోందా అనే కోణంలో విచారణ చేపట్టామని చెప్పారు.

### నెటిజన్ల ప్రశంసలు.. హక్కుల సంఘాల ఆందోళన

లాగోస్ డి మోరెనో ప్రాంతంలో ఇటీవల కాలంలో మోటార్ సైకిల్ దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో విసిగిపోయిన స్థానిక ప్రజలు, నెటిజన్లు ఈ 'మెక్సికన్ బ్యాట్‌మ్యాన్' చర్యలను టిక్‌టాక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో



తెగ పొగిడేస్తున్నారు. 'పోలీసులు చేయలేని పనిని అతడు చేస్తున్నాడు' అంటూ కామెంట్లు పెడుతున్నారు.

కానీ, మానవ హక్కుల సంఘాలు మాత్రం ఇలా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నాయి. నేరస్థులైనా సరే, ఇలా సొంతంగా శిక్షలు వేయడం వల్ల సమాజంలో హింస మరింత పెరుగుతుందని, ఇది న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసినట్టవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# ఎలక్ట్రికల్ సేఫ్టీ ప్రమాణాలు తప్పక పాటించాలి

## – ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టరేట్, సీఈఐజీ జీ. విజయలక్ష్మి



క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ వినియోగదారులందరూ ఎలక్ట్రికల్ సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఏపీ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టరేట్, సీఈఐజీ జీ. విజయలక్ష్మి సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ ఈఈఈ విభాగంలోని ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రికల్ సేఫ్టీ డైరెక్టరేట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం లారా గ్రీన్ ఫీల్డ్‌లో "ఎర్తింగ్ అండ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ" అంశంపై వర్సిటీ సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీ. విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి మోటార్ స్టార్టర్లు, స్విచ్‌లు అమర్చిన ఇనుప బోర్డులకు విధిగా ఎర్తింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. మోటార్లు పనిచేయని సందర్భాల్లో రైతులు స్వయంగా విద్యుత్ స్తంభాలు లేదా ట్రాన్స్‌ఫార్మర్లపైకి ఎక్కి మరమ్మత్తులు చేయడానికి ప్రయత్నించరాదన్నారు.

పొలాల్లో తెగిపడిన లేదా తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలకు దూరంగా ఉండి, సంబంధిత విద్యుత్ సిబ్బందికి లేదా గ్రామ సచివాలయాల్లోని ఎనర్జీ అసిస్టెంట్లకు సమాచారం అందించాలని తెలిపారు.

ఎర్తింగ్, ఎలక్ట్రికల్ సేఫ్టీకి సంబంధించి మరిన్ని సూచనలు చేస్తూ విద్యుత్ పరికరాలకు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన వస్తువులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లు, పరికరాలను తాకరాదన్నారు. చిన్నారులు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఇళ్లలో, వాణిజ్య సంస్థల్లో లూజ్ ఎర్త్ కనెక్షన్లు, లూజ్ వైరింగ్ లేకుండా శాశ్వత ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల పరిసరాల్లో తాత్కాలిక వైరింగ్‌కు బదులుగా పీవీసీ పైపుల ద్వారా శాశ్వత వైరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ తీగలు ప్రయాణించే వాహనాలపై ప్రమాదవశాత్తు పడినట్లయితే లేదా వాహనం విద్యుత్ లైన్లను తాకినట్లయితే, వాహనం నుంచి కాళ్లు కలపకుండా హోపింగ్ (గెంతుతూ బయటకు వచ్చే) విధానాన్ని అనుసరించాలని వివరించారు. ఇళ్లలో ఎంసీబీ , ఈఎల్‌సీబీ వంటి రక్షణ పరికరాలను ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. విద్యుత్ షాక్ సంభవించినప్పుడు బాధితుడిని నేరుగా తాకకుండా ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ వై. ప్రసాద్, డెప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ విద్య, ఎండీ హుస్సేన్, విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా ప్రగతిలో మరో కీలక మైలురాయి



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు చేతుల మీదుగా పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం సత్తెనపల్లిలో 11వ తరగతి ప్రారంభోత్సవం మరియు ప్రతిభావంతుల సత్కారం . పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం సత్తెనపల్లిలో సోమవారం 11వ తరగతి (ఇంటర్మీడియట్ ) తరగతిను పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యన్.సి.సి, స్కౌట్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

ఒక చెట్టు అమ్మ పేరుతో కార్యక్రమంలో భాగంగాఎంపీ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 11వ తరగతిని అధికారికంగా ప్రారంభించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ..పాఠశాల పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆహ్లాదకరమైన ప్రాంగణం, విద్యా ప్రమాణాలు మరియు వినూత్న కార్యక్రమాలను అభినందించారు. విజ్ఞానం, క్రీడలు మరియు సహపాఠ్య కార్యక్రమాలలో విద్యాలయం సాధిస్తున్న విజయాలను కొనియాడారు. విద్యార్థుల ప్రతిభను, ఉపాధ్యాయుల అంకితభావాన్ని మరియు విద్యాలయ ఉపాధ్యాయుల సమిష్టి కృషిని ప్రశంసిస్తూ, ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పలు రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సత్కరించారు. సౌజన్య ఏఐ (కృత్రిమ మేధస్సు)లో 93 పిఐ సాధించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. సత్యం అనే విద్యార్థికి ఆంగ్లంలో 85 పిఐ సాధించినందుకు ప్రశంసాపత్రం ప్రదానం చేశారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి శంకర్ ను కూడా ప్రశంసాపత్రంతో సత్కరించారు.అండర్--17 వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలిచి రీజినల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు షీల్డ్‌లు మరియు పతకాలు అందజేశారు. 9వ తరగతి విద్యార్థి శ్లోక్ గుప్తా భారత ప్రభుత్వ 'ఇన్స్పైర్--మనక్' అవార్డు కింద ?10,000 ప్రోత్సాహక నగదు అందుకున్న సందర్భంలో ప్రత్యేకంగా విద్యార్థిని సత్కరించారు. స్కౌట్స్ ఢ గైడ్స్ రాష్ట్ర పురస్కారానికి ఎంపికైన విద్యార్థులు మరియు వారి ఇన్‌చార్జ్ బజరంగ్ భీల్ ని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ను సామాజిక సేవ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మరియు విశిష్ట నాయకత్వానికి గుర్తింపుగా స్టూడెంట్ డెవలప్మెంట్ సొసైటీ తరఫున ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు కు , అతిథులకు, తల్లిదండ్రులకు మరియు హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యాలయం భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్య, నవాచారం మరియు విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమం విద్యాలయ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోగా, 11వ తరగతి ప్రారంభంతో విద్యాలయం విద్యా ప్రగతిలో మరో కీలక మైలురాయిని చేరుకుందనే జగదీష్ గుప్తా అన్నారు.




# పుడమితల్లికి ప్రణమిల్లి.. సిరిసంపదలు ఆకాంక్షించి ఏరువాక వైభవం.. సాగు సంబరం








రెంటచింతల క్రైమ్ కౌంటర్ వ్యవసాయ సీజన్ ప్రారంభానికి సూచికగా రైతులు సంబరంగా నిర్వహించుకునే ఏరువాక పున్నమి వేడుకలను సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సంప్రదాయంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనుల్లో తమకు చేదోడువాదోడుగా ఉంటున్న పశువులను రంగుల అలంకరణతో సింగారించి వాటికి పూజలు చేశారు. తొలకరి చినుకులతో మొదలైన ఖరీఫ్ సాగు పనులు నిర్విఘ్నంగా సాగాలని కోరుతూ ఎద్దులను, నాగలిని గౌరవిస్తూ పూజలు చేసి దుక్కి దిన్నే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వర్షాలు సమృద్ధిగా కురిసి అధిక దిగుబడులతో సిరులు పండాలని ఆకాంక్షిస్తూ గోమాత, భూమాత, ప్రకృతిమాతలకు శాస్త్రోక్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో రైతులు వీధుల్లో ఊరేగింపులు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రెంటచింతలలో సాయంత్రం నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో చిన్నారులు రైతన్నల వేషధారణలో నాగలి పట్టి పాల్గొనడం అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో ఈవో గాదె రామిరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్నదాతలకు సీఎం చంద్రబాబు ఏరువాక శుభాకాంక్షలు



క్రైమ్ కౌంటర్ గుంటూరు బ్యూరో (కట్టా నాగరాజు)ఏరువాక పున్నమి సందర్భంగా అన్నదాతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులకు ఆయన సోమవారం శుభాకాంక్షలు తెలియజేశారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు రైతన్నలు భూమిని, పశు సంపదను పూజించి ప్రకృతితో అనుసంధానం అయ్యే కార్యక్రమం ఏరువాక అని గుర్తు చేశారు. పాడి పంటలతో రైతన్నల ఇళ్లలో వెలుగులు నిండాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ప్రకృతిని పూజించే గడ్డపై పుట్టిన మనం ఆ సంప్రదాయాలను పాటిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రకృతి సాగుతో పంటలు పండించి మన భూమిని, మన ఆరోగ్యాన్ని విషతుల్యం కాకుండా కాపాడుకుందామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ చొరవ తీసుకుంటుందని రైతులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులు జమ చేసి.. వారికి అండగా నిలిచామని స్పష్టం చేశారు. ఎల్ నినో, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తలెత్తే సవాళ్లను రైతన్నలు అధిగమించాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రభుత్వ సూచనలు, సలహాలు పాటిస్తూ రైతన్నలు సాగుతో సిరులు పండించాలని ఆకాంక్షిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

# 41 ఏళ్ల సేవలకు ముగింపు..

## వేటపాలెం ఐసీడీఎస్ ఉద్యోగి శ్రీదేవికి ఘన సన్మానం



వేటపాలెం, జూన్ 29 (క్రైమ్ కౌంటర్): వేటపాలెం ఐసీడీఎస్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా 41 సంవత్సరాల పాటు సేవలందించిన అరటిపల్లి శ్రీదేవి పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ టి. ఝాన్సీ మాట్లాడుతూ, అంకితభావంతో విధులు నిర్వహించిన ఉద్యోగులను పదవీ విరమణ అనంతరం కూడా సమాజం చిరకాలం గుర్తుంచుకుంటుందని అన్నారు. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేసిన శ్రీదేవి అందరి మన్ననలు పొందారని కొనియాడారు.41 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసిన శ్రీదేవిని శాలువా కప్పి, జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు. సహోద్యోగులు ఆమె సేవలను ప్రశంసిస్తూ పదవీ విరమణ జీవితంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీదేవి కుటుంబ సభ్యులు మహేష్, సుప్రజా, జ్యోతి, బాపట్ల జిల్లా డీడబ్ల్యూసీడబ్ల్యూఈఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, ఎల్‌డీసీ కరుణాకర్, వేటపాలెం ప్రాజెక్టు కార్యాలయ యూడీసీ ప్రసన్న, ఎల్‌డీసీ రామచంద్రయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, అభిమానులు పాల్గొని ఆమెను అభినందించారు.

# శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్




వేటపాలెం, జూన్ 29 (క్రైమ్ కౌంటర్): చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ సోమవారం వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రావూరుపేట శివారు ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అమ్మవారి శిడిమాను బండిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులను పలకరించి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, బండ్ల బాబు, నాగేశ్వరరెడ్డి, గంగాధర్, రాము, రిటైర్డ్ ఈఓ దాస్, సుశీల, పెయింటర్ శివ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది.

## జై కృష్ణ సినీ ప్రవేశానికి అభిమానుల ఆత్మీయ సమావేశం




**చీరాల జూన్ 29 (క్రైమ్ కౌంటర్):** సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ మనవడు, స్వర్గీయ రమేష్ బాబు కుమారుడు జై కృష్ణ హీరోగా వెండితెరకు పరిచయం కానున్న సందర్భంగా ఆదివారం స్థానిక సారథి స్టూడియోలో సీనియర్ కృష్ణ అభిమానులు, మహేష్ బాబు అభిమానుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి చీరాల నుంచి మహేష్ బాబు అభిమానులు హాజరై జై కృష్ణ సినీ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో జై కృష్ణను ఘనంగా సన్మానించారు. వక్తలు మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో తరం సినీ రంగంలో అడుగుపెడుతుండటం అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. జై కృష్ణ నటించిన తొలి చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో అభిమానులు చిత్ర విజయంపై ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణ, మహేష్ బాబు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆణిముత్యాలకు అభినందన సభ




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** ఇటీవల పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్కూల్ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్ పెదకూరపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు అలాగే, 500 మార్కులు తెచ్చుకున్న ఇదే పాఠశాలకు చెందిన మరో పదిమంది విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని రమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమణ మాట్లాడుతూ గ్రామానికి మండలానికి విద్యార్థులు గర్వకారణంగా నిలిచారని విద్యార్థులను కొనియాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన..మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్



**జూన్ 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ సోమవారం తన నివాసంలో పెద్ద శంకరంపేట్ మండలం, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బసపూర్ కిష్టారెడ్డికి రూ.51 వేలు, గుంట మనోజ్ఞకు రూ.60 వేలు, మహేంద్రకర్ సంధ్యకు రూ.60 వేలు, గౌలి అంబాజీకి రూ.1 లక్ష 20 వేలు, సనకు రూ.36 వేలు, దిగ్వాల్ సౌజన్యకు రూ.16 వేలు, కులకర్ణి సునీతకు రూ.60 వేలు చొప్పున ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఏరువాక పున్నమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

### రైతులతో కలిసి భూమి పూజ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి





**వేటపాలెం, జూన్ 29 (క్రైమ్ కౌంటర్):** ఏరువాక పున్నమి సందర్భంగా వేటపాలెం మండలం,పందిళ్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ పందిళ్లమ్మ తల్లి దేవస్థానంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రైతులతో కలిసి భూమి పూజ చేసి కొత్త సాగు పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు రైతాంగానికి ఏరువాక పున్నమి అత్యంత పవిత్రమైన పండుగల్లో ఒకటని అన్నారు. భూమాతను, పశుసంపదను ఆరాధిస్తూ ప్రకృతితో రైతుకు ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఈ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందన్నారు. తొలకరి వర్షాలతో నేల సాగుకు సిద్ధమైన ఈ సమయంలో ఎడ్లకు పూజలు చేసి, కొత్త నాగలితో తొలి దుక్కి దున్నడం మన పూర్వీకుల సంప్రదాయమని పేర్కొన్నారు.


సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతుల ఇళ్లు సిరిసంపదలతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే తొలి విడత పీఎం–కిసాన్––అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వ నిబద్ధతను చాటిందన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడంతో పాటు సాగునీటి సౌకర్యాల మెరుగుదల, పంటలకు గిట్టుబాటు ధర, సులభ రుణాల కల్పన, ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా సాగు పనులు చేపట్టాలని, ప్రతి దశలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, పందిళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలచంద్ర, చీరాల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పోలకం చంద్రశేఖర్, పందిళ్లపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లప్రోలు శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి జంగిల్ రాముడు, చీరాల పీఏసీఎస్ అధ్యక్షుడు కోటి మోహన్ కృష్ణ, జనసేన నాయకుడు ఆర్కే నాయుడు, తెలుగు యువత నాయకులు, అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 85 ఫిర్యాదుల స్వీకరణ.

### మోసాలు,భూ తగాదాలు,కుటుంబ వివాదాలపై వేదికలో ప్రజల వినతులు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి:జి.ఎం.కె. గాంధీ):**–పల్నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) జే.వి. సంతోష్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు,ఆర్థిక మోసాలు,భూ వివాదాలు,సైబర్ మోసాలు,వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 85 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి నిర్ణీత గడువులో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను బాధ్యతగా పరిశీలించి చట్టపరంగా పరిష్కరించాలని సూచించారు. ఈ వేదికలో పిడుగురాళ్ల మండలానికి చెందిన రైతులు మొక్కజొన్న సీడ్ ఉత్పత్తి పేరుతో సాగు చేయించి పంటను కొనుగోలు చేసిన అనంతరం రూ.10.85 లక్షల బకాయిలు చెల్లించకుండా మోసం చేసిన సీడ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. నాదెండ్ల మండలానికి చెందిన ఓ రైతు ఫేక్ యూట్యూబ్ ఛానల్ ద్వారా తనపై అసత్య ప్రచారం చేస్తూ పరువు నష్టం కలిగించడమే కాకుండా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పోలీసులను ఆశ్రయించాడు. గురజాలకు చెందిన ఓ వ్యక్తి తన వారసత్వ భూమిలో అక్రమంగా రోడ్డువేసి డబ్బులు ఇవ్వకుంటే భూమిలోకి రానివ్వబోమని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. నరసరావుపేటకు చెందిన ఓ



సివిల్ ఇంజనీర్ తన భార్య కుటుంబ సభ్యులు రూ.62 లక్షల నగదు, రూ.35 లక్షల విలువైన బంగారం తీసుకుని ఆస్తులను భార్య పేరుపై నమోదు చేయించి అనంతరం కుటుంబ విభేదాలు సృష్టించి మోసానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఫిర్యాదులు నమోదు చేయడంలో పోలీసు సిబ్బంది సహకారం అందించారు. అందిన ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థులారా ప్రతిరోజూ మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి భానుప్రకాష్ (యూఎస్ఏ)



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గ్రామీణ ప్రాంతాలలో విద్య నానాటికీ భారమవుతోంది అని, అన్ని వర్గాల రైతు కుటుంబాలలో ఎదురయ్యే సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి అని ఎన్నారై భాను ప్రకాష్ సోమవారం అన్నారు. పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి అర్తిమళ్ళ విష్ణు కు లాప్ టాప్ ఎన్నారై భాను ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వాహకులు అందించారు . ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ గ్రామీణ విద్యాభివృద్ధికై ఎల్లప్పుడూ చేయితనందిస్తూ, పేద రైతు కుటుంబాల విద్యార్థులకు సహకరిస్తూ మాగులూరి ఫౌండేషన్ నిరంతర ప్రస్థానం వందలాది కార్యక్రమాలతో కొనసాగుతూనే ఉందని తెలిపారు. నేటి యువత ఉత్సాహం సృజనాత్మకత చాలా గొప్పవని సామాజిక మాధ్యమాల సమస్యలు ఒకవైపు, తెలిసీ తెలియని వయసులో డబ్బు ఆకర్షణ ఒకవైపు, గ్రామాలలో నెలకొని ఉన్న సామాజిక, రాజకీయ విషవలయం మరోవైపు. ఎటుపోవాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో నేటి యువత ఉంది అన్నారు. ప్రతి రోజూ ప్రశ్నించుకునే సమయం మరోవైపు చదువులేని తల్లిదండ్రులు, రైతాంగం మాత్రం ఈనాటికీ అహర్నిశం కష్టపడుతూ, తమ రెక్కలు ముక్కలు చేసుకుని లక్షల్లో ఫీజులు కట్టి పిల్లలను చదివిస్తున్నారని, అవగాహన లేక తాము చదువుకు దూరమైనా తమ పిల్లల భవిత బావుండాలని రైతు, బడుగు బలహీన వర్గాల కుటుంబాలలో చేస్తున్న ప్రయత్నం కచ్చితంగా అభినందనీయం అని భాను తెలిపారు. చివరిగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులారాఒక్క విషయం మాత్రం నిజం శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది అని విశాల దృక్పథంతో భవిష్యత్తు గురించి గొప్పగా కలలు కందాం అని మంచి ప్రణాళికతో కష్టపడదాం అని విజయం సాధించి మన కుటుంబానికి, గ్రామానికి, దేశానికీ ఆదర్శంగా నిలుద్దాం అన్నారు. వంద జీవితాలను నిలబెడదాం అని చెప్పారు భాను.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: పాల్వాయి సొసైటీ చైర్మన్ అల్లం నాగలక్ష్మి



**రెంటచింతల క్రైమ్ కౌంటర్:** ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని పాల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లం నాగలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం పాల్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రాంగణంలో ఆమె ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా అల్లం నాగలక్ష్మి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో పచ్చదనం వెల్లివిరిసేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ?"ప్రకృతిని కాపాడుకోవడం అంటే మనల్ని మనం కాపాడుకోవడమే. మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత." అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మాచర్ల జీడీసీసీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ కరుణాకరరావు, సొసైటీ సిబ్బంది , స్థానిక ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

## హార్ట్ ఎటాక్ మరణించిన సురేష్ కుటుంబానికి 60 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్




**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి :పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండల పరిధిలోని ముటుకూరు గ్రామం ఎస్సీ మాదిగ కాలనీలోని మాచర్ల మైఖేల్ కుమారుడు మాచర్ల సురేష్ రెండు నెలల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. అలాగే వారి కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి గమనించిన మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండల రవి కి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి ముటుకూరు గ్రామం చేరుకొని మాచర్ల మైఖేల్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యుల హృదయాల్లో మానోధైర్యాన్ని నింపి వారి కుటుంబానికి మండవా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపి సురేష్ కుమార్తెకు 35వేల రూపాయల చెక్కును కుమారుడికి 35 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తదనంతరం మండవ రవి మాట్లాడుతూ చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన బాధను అధిగమించి చదువుపై దృష్టి సారించి జీవితంలో గొప్పగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అలాగే చదువుకోవడానికి అవసరమైన డబ్బును మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం ద్వారా నేరుగా తమ కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మాది కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదుల పరిశీలన

**జూన్ 29 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులతో ఎస్పీని ప్రత్యక్షంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను ఎస్పీ శ్రద్ధగా విన్నారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు.

# జేపీసీ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే తెనాలి

**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తుళ్లూరు గ్రామంలో జేపీసీ నాయకులు, రైతులు, మహిళలతో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సోమవారం సమావేశమయ్యారు. ఇటీవల వైసీపీ రాజధాని పరిరక్షణ కమిటీ పేరుతో అమరావతిలో పర్యటించిన వైసీపీ బృందం చర్యలపై జేపీసీ, రైతు నాయకులతో ఆయన చర్చించారు.

ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రైతులతో ఎప్పటికప్పుడు సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటున్నారని, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అందుబాటులో ఉ ంటూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని,త్రీ-మెన్ కమిటీ రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తోందని పేర్కొన్నారు.

సీఆర్డీఏ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నారని ఈ విధంగా రైతులు సంతృప్తిగా ఉన్న పరిస్థితుల్లో వైసీపీ రౌడీలను వెంటబెట్టుకుని వచ్చి అమరావతిలో అలజడి సృష్టించే కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

పురాణాల్లో ఋషులు యజ్ఞాలు చేస్తుంటే రాక్షసులు వాటిని భంగం చేసేవారని , అలాగే ఇప్పుడు రాక్షసులు లేరు కాబట్టి రౌడీలను వెంటబెట్టుకుని వచ్చి దౌర్జన్యాలకు పాల్పడాలని వైసీపీ ప్రయత్నిస్తోందిఅని విమర్శించారు.రాష్ట్ర పార్టీ



కార్యాలయంపై దాడి చేసిన వారికి వైసీపీ రాజధాని పరిరక్షణ కమిటీతో ఉన్న సంబంధం ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అమరావతిపై కుట్రలను రైతులు సహించరని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే అమరావతి రైతులు తిరగబడతారని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమారు హెచ్చరించారు.

# ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు యరపతినేని.





**క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి పిడుగురాళ్ళ:**పట్టణంలోని ఎండిఓ కార్యాలయం లోపర్యావరణ పరిరక్షణలో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వున్న 44,346 అంగన్వాడి సెంటర్లకు ఎలక్ట్రికల్ స్టవ్( ఇండక్షన్ స్టవ్)లు, పాత్రలు పంపిణీలో భాగంగా గురజాల నియోజకవర్గంలోని 315 అంగన్వాడి సెంటర్లకు పిడుగురాళ్ల పట్టణంలోని ఎండిఓ కార్యాలయం లో ఐసిడిఎస్ కార్యాలయం నందు పిడుగురాళ్ల ఐసిడిఎస్ మరియు గురజాల ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్లకు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఎలక్ట్రికల్ స్టవ్ (ఇండక్షన్ స్టవ్)లు పాత్రలను అంగన్వాడీ సెంటర్ల టీచర్లకు పంపిణీ చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమంలో ముందుగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని యరపతినేని పరిశీలించటం జరిగింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ నేతలు, ఐసిడిఎస్ సి డి పి ఒ, సూపర్ వెజర్స్, అంగన్వాడీ టీచర్స్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి జయంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేపట్టిన నాగసరపు సుబ్బరాయ గుప్తా.

## నాగసరపు రామారావు జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ)** – నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ నారాయణ కళాశాలల సెక్రటరీ ఢ కరెస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తండ్రి కీ.శే. నాగసరపు రామారావు 93వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.మా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేద చిన్నారులు,వృద్ధులు, యాచకులకు అన్నదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. నరసరావుపేటలోని ఏంజెల్ చిల్డ్రన్స్ హోమ్‌ను సందర్శించిన నాగసరపు సుబ్బరాయ గుప్తా కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న చిన్నారులతో ఆప్యాయంగా గడిపారు.నాగసరపు సుబ్బరాయ గుప్తా కుమారుడు రాందేవ్ గుప్తా చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి భోజనం చేస్తూ వారిని విద్యలో రాణించాలని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న వృద్ధులు, నిరాశ్రయులు, యాచకులకు నాగసరపు సుబ్బరాయ గుప్తా స్వయంగా భోజన ప్యాకెట్లు అందజేశారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా స్వయంగా వారి వద్దకు వెళ్లి అన్నదానం చేసారు.ఈ సందర్భంగా నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ తమ తండ్రి కీ.శే.నాగసరపు రామారావు సమాజ సేవకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారని ఆయన చూపిన మార్గంలోనే తమ కుటుంబం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ కుటుంబానికి సంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. పేదల ఆకలి తీర్చడం కన్నా గొప్ప దానం లేదని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కూడా విద్య, వైద్యం, పేదల



సంక్షేమం, అనాథ పిల్లల సహాయార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.మా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యవస్థాపకులు స్వర్ణ నాగరాజును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో ట్రస్ట్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాగసరపు రూపేష్ గుప్తా,రాందేవ్ గుప్తా,స్వర్ణ నాగరాజు, ట్రస్ట్ సభ్యులు,సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 204 ప్రకాశం, మంగళవారం 30- 06 - 2026 పేజీలు : 4 వెల. 2







## కాకినాడ ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో వైసిపి ఇన్ ఛార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీపై ఫిర్యాదు చేశారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పై పంతం నానాజీ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల సమయంలో జగనన్న సభకు వచ్చే ప్రజలను చూస్తే చాలు పంతం నానాజీ స్వయంగా ఎన్నికల్లో పోటీ చేయడం మానుకుంటాడని ఎద్దేగా చేశారు. ప్రతిపక్ష నేతతో మర్యాదగా మాట్లాడలే కానీ ఈ విధంగా అమర్యాదగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు నాగార్జున రెడ్డి తెలిపారు....

## బైరెడ్డి వారి జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని, చంద్ర, బోయిళ్ల



**పామూరు, జూన్ 29,క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, నిర్మలాదేవి దంపతుల కుమారుడు జస్వంత్ రెడ్డి, అనూష రెడ్డి దంపతుల కుమార్తె ఆద్య జన్మదిన వేడుకలు బెంగుళూరు లోని ఈవెంట్స్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు , సి ఎస్ పురం మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి పాల్గొని చిన్నారి ఆద్యకు ఆశీర్వదించారు. ఈ జన్మదిన వేడుకలలో మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, నుచ్చు పొద ఫిషర్మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజారహంతుల్లా, పోలు సుధాకర్ రెడ్డి, బైరెడ్డి వెంగల్ రెడ్డి, సుబ్బరాజు, యరశింగ్ ప్రసాద్, నారాయణ, పి ఆర్ నవీన్, పవన్ కుమార్, పోతు ఠాగూర్, ఇర్రి కృష్ణారెడ్డి, మట్లే రాహుల్ యాదవ్, యోగి రెడ్డి, బంధువులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిన్నారి ఆద్య ను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన ఉప్పల్ జోనల్ కమీషనర్ రాధిక గుప్తా, చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:**చిలుకానగర్ డివిజన్ పరిధిలో సర్ ప్రక్రియలో భాగంగా పలు పోలింగ్ బూత్ లను ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల గుర్తింపు ఏ విధంగా జరుగుతుందో బి ఎల్ ఓ లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటర్ ప్రక్షాళన చేసేందుకు గాను ఎన్నికల సంఘం సర్ ప్రక్రియను తీసుకువచ్చిందని, ప్రతి బి ఎల్ ఓ క్షేత్రస్థాయిలో పర్యటించి సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. అర్హులు ఓటును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఓ లదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ పూల్ సింగ్ చౌహాన్, సూపర్వైజర్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవోను రద్దు చేయాలి




**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 673, 975 ద్వారా మునిసిపల్ ఆస్తులు పౌర సేవలు ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎల్విజి భవన్ లో సమావేశశీ సోమవారంజరిగింది. ఈ సమావేశానికి ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను ప్రైవేటీకరిస్తూ జీవో నెంబర్ 673 విడుదల చేసిందన్నారు .దీని ద్వారా నగరంలోని ఖాళీ స్థలాలు మార్కెట్ స్థలాలు వాణిజ్య సముదాయాలు రోడ్లు పార్కులు మంచినీరు పారిశుధ్యం వంటి వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామన్నారు. అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఏవి పుల్లారావు మాట్లాడుతూఈ జి.ఓ ప్రైవేటు సంస్థలకు పాలకవర్గాలకు లాభం తప్ప ప్రజలకు ఉపయోగం లేదు.కార్పొరేట్ సంస్థలు దోచుకుని ప్రజలపై భారాలు యూజర్ చార్జర్ ల ను వసూలు చేస్తారు అందుకని ప్రజలపై భారాల మోపే ఈ జీవో ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో జీవోను రద్దు చేయాలని నగరపాలక సంస్థ వద్ద నిరసన తెలపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ కార్యదర్శి టి.భక్తసింగ్ రాజు సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు,ఒంగోలురిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు ఒంగోలు నగర వర్తక వాణిజ్య మండలి అధ్యక్షుడు దేవతు శ్రీరాములు ఓ పి డి ఆర్ నాయకులు చవాల సుధాకర్ ,పౌర సంఘాల సమైక్య కన్వీనర్ జీ రమేష్, బత్తుల ముసలారెడ్డి, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు ,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎంవి శేషయ్య ,జి.ఉదయ భాస్కర్, సిఐటియు నగర నాయకులుదామా శ్రీనివాసులు, పేరయ్య టీవీఆర్ సుబ్బారావు డి అంజిరెడ్డి సిహెచ్ లక్ష్మీనారాయణ సిహెచ్ వినోద్ ఎస్వీ రంగారెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ వి భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు

## ఏరువాక కార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పోకూరి మాల్యాద్రి మండలంలోని సింగమనేనిపల్లిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు – రైతుల ఆధ్వర్యంలో నవధాన్యాల విత్తనోత్సవశీ ఏరువాక పౌర్ణమి' కార్యక్రమాన్ని రైతాంగంతో కలిసి అత్యంత ఉత్సాహంగా సోమవారం జరిగింది. వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని, సాగుదారుల ( సమక్షంలో పొలంలో పొగాకు బోర్డు సిబ్బందిచేతుల మీదుగా 'నవధాన్యాలు' విత్తే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ఎ. ఎస్ శ్రీనివాస రావు నాగరాజు ఫీల్డ్ ఆఫీసర్ /
ఎం. మాల్యాద్రి గాలి (ఫీల్డ్ అసిస్టెంట్ /
లికార్యక్రమ విశేషాలు:
ఈ సందర్భంగా పొగాకు బోర్డు అధికారులు మాట్లాడుతూ.. ఏరువాక పౌర్ణమి అనేది రైతుల పండుగ అని, తొలకరి పలకరింపుతో వ్యవసాయ పనులకు నాంది పలికే ఈ రోజున నవధాన్యాలు చల్లడం మన సంప్రదాయమని అన్నారు. సాగుదారులు ప్రకృతి ప్రసాదించే వర్షాలను సద్వినియోగం చేసుకుని ఈ ఏడాది మంచి దిగుబడులు, నాణ్యమైన పొగాకు పంటను పండించి లాభాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. అలాగే, నవధాన్యాలు విత్తడం ద్వారా భూసారం పెరగడమే కాకుండా, పంటలకు మేలు జరుగుతుందని రైతులకు వివరించారు.
పొగాకు బోర్డు అధికారులు, సిబ్బంది స్వయంగా రైతులతో కలిసి పొలంలోకి దిగి నవధాన్యాలు విత్తడం స్థానిక సాగుదారులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు,పొగాకు బోర్డు సిబ్బందిస్థానికులుని ఆనందంగా పాల్గొన్నారు.

## ఏపీ టెట్ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,** యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే తయారుచేయబడిన ఏపీ టెట్ పరీక్షకు అత్యంత ఉపయోగకరమైన తక్కువ ధరలో నాణ్యమైన మెటీరియల్ ఎమ్మార్సీవద్ద ఎంఈఓ లుకే సుబ్బారెడ్డి ఎం ఎస్ కెశర్మ సోమవారంచేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ బాగా చదివి త్వరగా టెట్ పాస్ అవ్వాలని ఎంఈఓలు ఇద్దరూ ఆకాంక్షించి మార్గ నిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ ముప్పరాజు కోటేశ్వరరావు ఓవి రమణయ్య యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పొన్నగంటి వెంకటేశ్వర్లు , మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు దామా కొండప నాయుడు చిత్తారి వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిలర్స్ పొందూరి మురళీకృష్ణ , పీవీ రమేష్ , ఎస్.కె సిరాజ్ , కె వరదారావు పలుమంది ఉపాధ్యాయులుపాల్గొని విజయవంతం చేశారు.

## మానవత్వం చాటిన కలెక్టర్..



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....** ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తిని దగ్గరుండి అంబులెన్స్ లో ఎక్కించి హాస్పటల్ కు పంపించి మానవత్వం చాటుకున్నారు మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత. వివరాల్లోకెళితే మార్కాపురం–తర్లుపాడు రోడ్డులో సోమవారం మధ్యాహ్నం రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడి రోడ్డు పక్కన పడిపోయాడు. కలెక్టరేట్ నుంచి మార్కాపురం పట్టణంలోకి వెళుతున్న జిల్లా కలెక్టర్ తన వాహనాన్ని ఆపి వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేయించి గాయపడ్డ వ్యక్తిని దగ్గరుండి అబులెన్స్ లో పంపించారు. దీంతో కలెక్టర్ సమయాస్ఫూర్తి, గొప్ప మనస్సు కు పలువురు కృతజ్ఞతలు తెలుపుతున్నారు....

## ద్విచక్ర వాహనాలు డి.. ఒకరు మృతి




**పామూరు, జూన్ 29,క్రైం కౌంటర్** రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగినది. పామూరు ఎస్ ఐ కె అనూక్ తెలిపిన వివరాలు మేరకు పిసి పల్లి మండలం బట్టుపల్లి గ్రామం నకు చెందిన చరంచర్ల చిన బ్రహ్మయ్య(67) తండ్రి ముసలయ్య, తన తమ్ముడి కుమారుడి పెండ్లికి చెప్పడం కొరకై తన గ్రామం నకు చెందిన చలంచర్ల బ్రహ్మయ్య తండ్రి కొండయ్య మోటార్ సైకిల్ పై ఇద్దరు కలిసి వస్తూ బోట్ల గూడూరు దాటిన తర్వాత జాతీయ రహదారి 167 బి నుండి కొండారెడ్డిపల్లి గ్రామము నకు వెళ్ళుటకు యూటర్న్ చేయుచుండగా. అదే సమయంలో పామూరు వైపు నుండి బోట్లగూడూరు వైపునకు వెళుతున్న ాూా 40 ఙఖ 9719 నెంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్ దాని నడుపుతున్న వ్యక్తి మోటర్ సైకిల్ ను వేగం గా నడుపుతూ వెళ్లి యూటర్న్ చేయుచున్న చరంచర్ల చిన్న బ్రహ్మయ్య గప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ను ఢీ కొనగా చరంచర్ల చిన్న బ్రహ్మయ్య మోటార్ సైకిల్ తో సహా రోడ్డు మీద పడి బలమైన రక్త గాయం లై అక్కడికక్కడే చనిపోగా మోటార్సైకిల్ నడుపుతున్న బ్రహ్మయ్యకు గాయములవగా హాస్పిటల్ తరలించబడింది. మరియు అలాగే పల్సర్ మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు కి( పీసీ పల్లి మండలం లోనీ తురకపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు) కూడా బలమైన దెబ్బలు తగలడంతో వారిని కూడా పామూరు నుండి మెరుగైన చికిత్స కొరకు కందుకూరుకు తరలించడం అయినది.

## వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ , పట్టణం లోని పెద్ద బజారు లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జేష్ఠ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంను ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య దేవుని ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....యువ నాయకులు శ్రీ బాలినేని ప్రణీత్ రెడ్డి ,ని తమ నివాసంలో కలిసిన ఒంగోలు జనసేన పార్లమెంటు నియోజకవర్గ అబ్జర్వర్లు శ్రీమతి తమ్మినేని మాధవి శ్రీమతి తాడి కృష్ణ లతా శ్రీమతి తూము పద్మ శ్రీమతి కోసూరి శిరీష మరియు కవిత తదితరులు పాల్గొన్నారు....

## మసీదు బండలో యుజిడి పైప్‌లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ప్రధాన రహదారిపై 450 మి.మీ. వ్యాసం గల ఆర్ సిసి యుజిడి పైప్‌లైన్ దెబ్బతినడంతో చేపడుతున్న మరమ్మత్తు, పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ యుజిడి పైప్‌లైన్ పగిలిపోవడంతో ఈ సమస్య తలెత్తిందని తెలిపారు. మరమ్మత్తు పనుల్లో వేగం పెంచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అర్ధరాత్రి వరకు పనుల వద్దే ఉండి స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని సూచించారు. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన మళ్లింపు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, కోడిచెర్ల రాములు, మల్లేష్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు కనువిందు చేసిన పోలేరమ్మ తల్లి అలంకారం



క్రైం కౌంటర్ ప్రతినిధి కొండపి నియోజకవర్గ ఇన్చార్జి, ఎం ఆదిరెడ్డి,జరుగుమల్లి మండలం లోని కామేపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరుణాళ్ళ లో భాగంగా సోమవారం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో అమ్మవారి అలంకారం భక్తులకు కనువిందు చేసింది. ఆలయ ఈవో బైరాగి చౌదరి గ్రామోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోటు పెదబాబు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....జులై 5వ తేదీన దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామంలో వైసీపీ నాయకులు వెన్న యల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకకి వచ్చి ఆశీర్వదించాల్సిందిగా కోరుతూ యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ,కి ఆహ్వాన పత్రికను అందజేశారు....

## దుబ్బాకలో ఒకే రాత్రి మూడు చోట్ల భారీ చోరీ

- కేజీ బంగారంతో పాటు భారీగా నగదు అపహరణ
- దుబ్బాక పట్టణంలో తాళం వేసిన ఇళ్లే దొంగల టార్గెట్
- రంగంలోకి సిద్దిపేట సీపీ సాధన రష్మీ పెరుమాళ్



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు దుబ్బాక పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి ఒకేసారి మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనతో దుబ్బాక పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గుర్తు తెలియని దుండగులు ఇళ్ల కిటికీలను ధ్వంసం చేసి లోపలికి చొరబడ్డారు. బీరువాలో దాచుకున్న నగదు, బంగారు ఆభరణాలను భారీగా ఎత్తుకెళ్లారు. ఉదయం చోరీ జరిగినట్లు గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దుబ్బాక పట్టణంలోని 15వ వార్డుకు చెందిన మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు చింత రాజ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కాశి యాత్రకు వెళ్లిన సమయంలో దొంగలు ఆయన ఇంటిని లక్ష్యంగా చేసుకున్నారు. అనంతరం మరో రెండు చోట్ల దుండగులు చోరీకి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న సీపీ రష్మీ పెరుమాళ్, ఏసీపీ రవీందర్ రెడ్డి, దుబ్బాక ఎస్సై కీర్తి రాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంట్లో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, చోరీకి సంబంధించిన ఆధారాలు సేకరించి దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఆమె వెల్లడించారు. ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీ జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## గతంలో మాపై తప్పుడు కేసులు పెట్టడం న్యాయమా?: వైఎస్సార్‌సీపీ నేతలపై దివాకర్ రెడ్డి ఆగ్రహం



పెద్దవడుగూరు జూన్ 29 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని చిన్నవడుగూరుకు చెందిన టీడీపీ నాయకుడు దివాకర్ రెడ్డి మండిపడ్డారు. పెద్దవడుగూరు మండలంలో గత 2019 నుండి 2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు, టీడీపీ కార్యకర్తలపై అక్రమంగా రౌడీ షీట్లు ఓపెన్ చేయడమే కాకుండా, తప్పుడు చీటింగ్ కేసులు బనాయించారని ఆయన గుర్తు చేశారు. నాడు అధికార బలంతో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినప్పుడు అదంతా ఏ రకంగా న్యాయమవుతుందని ఆయన నిలదీశారు.

నాటి వైఎస్సార్‌సీపీ నాయకుల అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన దివాకర్ రెడ్డి, అప్పట్లో మీ ఇష్టారాజ్యంగా తప్పుడు కేసులు పెడితే తప్పు లేదు కానీ, ఇప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుంటే మాత్రం ఏడుపులు ఎందుకని ప్రశ్నించారు. పెద్దారెడ్డి వర్గీయులు చేసిన తప్పులను ఎండగడుతూ, నాటి ప్రభుత్వ వేధింపులను మండల పరిధిలోని టీడీపీ శ్రేణులు, నాయకులు ఎన్నటికీ మరువలేరని ఆయన స్పష్టం చేశారు.

## దమ్ముంటే రాజీనామా చేసి గెలువు




క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: దమ్ము, ధైర్యం ఉంటే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలిపి చూపించాలని నంగునూరు, చిన్న కోడూరు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ యాదవ్ లు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు సవాల్ విసిరారు. సోమవారం సిద్దిపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తూ బీఆర్ఎస్ మిగిల్చిన సంక్షోభాన్ని సంక్షేమంగా మలిచిన కృశీవలుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రాష్ట్ర ఆదాయం ఖర్చులు భాహిరంగంగా ప్రజలకు వివరించి, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే, జీర్ణించు కోలేక ప్రతి రోజు మీరూ.. మీ బామ్మర్ది బురద జల్లాలని చూస్తున్నారు తప్ప ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోవడంలో మీరు ఇరువురు ఘోరంగా విఫలం చెందారని మాజీ మంత్రి హరీష్ రావుకు చురకలు అంటించారు. తెలంగాణా ప్రజలు మిమ్మల్ని అధికారం నుండి గద్దె దింపి ఇంట్లో కూర్చోబెట్టినా మీకు బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికి కూడా మీరు ఇంకా అధికారంలో ఉన్నట్టుగా భ్రమ పడుతూ ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్కాజ్ గిరి, జూబ్లీహిల్స్, ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, సర్పంచ్ ఎన్నికలలో 90 శాతం సర్పంచులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చాలా బాగుందని తెలంగాణా ప్రజలు సీఎం కితాభిచ్చారని పేర్కొన్నారు. ప్రజల తీర్పు చూసుకుంటూనే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్ళీ మేము అధికారంలోకి వస్తామని అహంకారంతో విర్రవీగుతున్న హరీష్ రావు దమ్ము, ధైర్యం ఉంటే ముందు నువ్వు సిద్దిపేటలో రాజీనామా చేసి గెలువాలని డిమాండ్ చేశారు. నువ్వు గనక రాజీనామా చేసి పోటీ చేస్తే తుక్కు తుక్కుగా ఓడించకుంటే తమ పేర్లు మార్చుకుంటానని హరీష్ రావుకు సవాల్ విసిరారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ పరశురాములు



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారత్ మన లక్ష్యం ముందుకు సాగాలని సర్పంచ్ తీగల పరశురాములు అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పసిపిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు తల్లి దండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. గ్రామపంచాయతీ దగ్గర పోలియో చుక్కలు ఉచితంగా వేస్తున్నారని అన్నారు. ఈ చుక్కలు ఎంతో సురక్షితమని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన..మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ సోమవారం తన నివాసంలో పెద్ద శంకరంపేట్ మండలం, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బసపూర్ కిష్టారెడ్డికి రూ.51 వేలు, గుంట మనోజ్ఞకు రూ.60 వేలు, మహేంద్రకర్ సంధ్యకు రూ.60 వేలు, గౌలి అంబాజీకి రూ.1 లక్ష 20 వేలు, సనకు రూ.36 వేలు, దిగ్వాల్ సౌజన్యకు రూ.16 వేలు, కులకర్ణి సునీతకు రూ.60 వేలు చొప్పున ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ సంయుక్త శ్రీధర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండలంలో సోమవారం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సంయుక్త శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాలయ నిర్మాణానికి రూ.2 కోట్ల 25 లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. గత ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికీ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె విమర్శించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని హర్షం ప్రకటించారు. దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తహసీల్దార్ కార్యాలయానికి నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ప్రజల్లో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ అగ్ర నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు చౌకబారు ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, వారి మాయ మాటల వలలో ప్రజలు పడొద్దని, అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం చెరుకు శ్రీనివాస్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామిగౌడ్, కమలాకర్, జగన్, ప్రతాప్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: రైతుల అభ్యున్నతి, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి అన్నారు. తొగుట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన సబ్సిడీపై విత్తనాల పంపిణీ కార్యక్రమంలో చెరుకు విజయ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పాల్గొని రైతులకు సబ్సిడీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటేనే అధిక దిగుబడులు సాధించడం సాధ్యమవుతుందన్నారు. అందుకే ప్రతి అర్హత కలిగిన రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో మరింత పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి



ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, మండల వ్యవసాయ అధికారి మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్కోళ్ళ నరసింహారెడ్డి, రైతులు లక్ష్మి, శ్రీనివాస్, యాదగిరి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకు జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో మహా నిరసన

## – 250 గజాల స్థలాల హామీని వెంటనే అమలు చేయాలి
## – ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు ఎన్నికల హామీలు నెరవేర్చాలి
## – భారీ సంఖ్యలో హాజరై నిరసనను విజయవంతం చేయాలి
## – తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందాడి మణిపాల్ రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: : తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారుల హక్కుల సాధన కోసం జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించనున్న మహా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కందడి మణిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 250 గజాల స్థలాలను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం, రైతులు, మహిళలు, ఉద్యమకారుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించే నిరసన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకులు గోపాల్, విజయ్, వెంకటేష్, మహేష్, సురేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షాళనకు అడ్డుపడితే మూసీలో వేసి తొక్కుతాం..

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడ్డా, ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అడ్డొచ్చిన వారిని మూసీలో వేసి తొక్కి మరీ ప్రక్షాళన చేసి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు ఎంత గోస అనుభవిస్తున్నారో చూస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ.. సబర్మతి నదిని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి.. యమునా నదిని ప్రక్షాళన చేసిన దానికంటే గొప్పగా మూసీని ప్రక్షాళించి ప్రపంచ దేశాల నుంచి ఇక్కడకు వచ్చి చూసి వెళ్లేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.13,006.27 కోట్లతో చేపట్టిన హ్యామ్ రోడ్ల పథకానికి ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి సంబంధించి అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ రూ.83 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీపై విమర్శలు చేశారు. "రెండున్నరేళ్లలో రేవంత్‌రెడ్డి ఏం తెచ్చారు, ఏం చేశారు అని అడుగుతున్నారు. వారికి సవాల్ విసురుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, పన్నెండేళ్ల కేంద్రంలోని బీజేపీ పాలన, రెండున్నరేళ్ల మా ప్రజాపాలనపై అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రత్యేకంగా చర్చిద్దాం. తెలంగాణ ప్రజలకు ఎవరం ఏం చేశామో తేలుద్దాం" అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నేతలు పదే పదే త్యాగాలు చేశామని, తమ త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పాటైందని చెబుతున్నారని, అసలు త్యాగాలు ఎవరివని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. "రాజీనామాలు, కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లతో పబ్బం గడిపిన మీది త్యాగమైతే.. తెలంగాణ తొలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే తప్ప పదవులు చేపట్టబోనని ప్రతిన బూనిన కొండా లక్ష్మణ్‌బాపూజీ త్యాగం ఏమవుతుంది? మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి, తన ఆరోగ్యాన్ని పణంగా పెట్టి నల్లగొండ గడ్డపై ఆమరణ దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్యాగం ఏమవుతుంది? రూ.100తో పెట్రోల్ తెచ్చుకుని, అర్ధరూపాయి పెట్టి అగ్గిపెట్టె తెచ్చుకోలేని అగ్గిపెట్టెరావుది త్యాగమా? లేక ఒంటి నిండా మంట పెట్టుకుని నిలువునా దహించుకుపోయిన అమరుడు శ్రీకాంతాచారిది త్యాగమా? మీవి త్యాగాలైతే.. కానిస్టేబుల్ కిష్టయ్య, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య చేసినవి ఏమవుతాయి?" అని రేవంత్ నిలదీశారు. రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం సృష్టించిందని ఆరోపించారు. రూ.60 వేల కోట్ల నుంచి రూ.8 లక్షల కోట్లకు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. బావ, బావమరిది (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) తోడేళ్లలా తెలంగాణ మీద పడి తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలెవరూ మళ్లీ వారు రావాలని కోరుకోవడం లేదని, వారి కుటుంబం, వారి దోపిడీకి, దొంగతనాలకు అండగా ఉన్నవారే మళ్లీ వారి పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు మాత్రం వారిని శాశ్వతంగా సామాజిక బహిష్కరణ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని నల్లగొండ గడ్డమీద నుంచి వేలాది మంది చెబుతున్నారని, వాళ్లను ఉప్పుపాతర వేశామని చెబుతున్నారని సీఎం పేర్కొన్నారు.ఆ పార్టీ నేతలు ఒంటి నిండా విషం నింపుకొని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూసీ నది కాలుష్యం కంటే వారి కడుపులోనే ఎక్కువ కంపు ఉందన్నారు. "ఈ సభకు వేలాది మంది ఆడబిడ్డలు వారికి నేను పండగకు సారె పంపిన చీరలు కట్టుకొని సంతోషంగా వచ్చారు. కానీ, బీఆర్ఎస్ వాళ్లు వారి మొదటి ఐదేళ్ల పాలనలో ఒక్క ఆడబిడ్డకైనా మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. పేదలంటే గుర్తింపుగా ఉండే రేషన్‌కార్డు అడిగితే జైళ్లలో పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక లక్షలాది మంది పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చాం.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 162 దరఖాస్తులు వివిధ సమస్యలపై అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులపై నమ్మకంతో ప్రజావాణికి వస్తారని తెలిపారు. అందువల్ల ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యతనిస్తూ సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సింగరాజుపల్లి లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పల్లెల అభివృద్ధి, నిస్వార్థ ప్రజాసేవే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిల మల్లారెడ్డి, విద్యాసాగర్, బిసి సెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, మండల ఎన్ ఐ సి యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,జిల్లా నాయకులు, గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు ,యువజన నాయకులు, పాల్గొన్నారు.

# తండ్రి హత్య కేసులో కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష..

## – పోలీసుల దర్యాప్తుకు ఫలితం



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు పద్మటి అశోక్ రెడ్డి (32)కు సంగారెడ్డి నాల్గవ అదనపు జిల్లా ఌ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.2,200 జరిమానా విధించింది. భూమి అమ్మకం విషయంలో తలెత్తిన వివాదంతో తన తండ్రి పద్మటి మాధవరెడ్డిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసులు శాస్త్రీయ ఆధారాలతో పటిష్టమైన సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించగా, ప్రభుత్వ న్యాయవాది సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష పడింది. ఈ కేసులో కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ న్యాయవాదిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

# సినిమా



## హీరో వేణు కామెంట్స్ వైరల్

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు.అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



## ఎండు చేపలతో ఈ వ్యాధులకు బై బై చెప్పొచ్చు.



ఎండుచేపలు.. చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. ఎండు చేపలను వివిధ వంటకాల్లో ఉపయోగించి రుచిని ఆస్వాదిస్తుంటారు. అయితే, ఈ రుచికరమైన ఆహార పదార్థం కేవలం నోటికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. కానీ, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఎండుచేపలను తీసుకోవడం మానుకోవాలి, లేదంటే జాగ్రత్తలు పాటించాలి. ఎండుచేపల వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం..

ఎండుచేపల ఆరోగ్య ప్రయోజనాలు

ఎండుచేపల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలోపేతం చేయడానికి, దంతాల ఆరోగ్యాన్ని కాపాడటానికి కీలకపాత్ర పోషిస్తాయి. ఎముకల సాంద్రతను పెంచి, వయస్సుతో పాటు వచ్చే ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలను నివారించడంలో ఇవి సహాయపడతాయి.

ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా శరీరం అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షించబడుతుంది. జలుబు, దగ్గు వంటి సాధారణ ఆరోగ్య సమస్యల నుండి త్వరగా కోలుకోవడానికి కూడా ఇవి తోడ్పడతాయి.

మహిళల ఆరోగ్యానికి ఎండుచేపలు ప్రత్యేకించి మేలు చేస్తాయి. మూత్రాశయం, గర్భాశయం, గర్భాశయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో ఇవి సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా, బాలింతలు ఎండుచేపలను తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. ఇందులో ఉండే పోషకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. శరీరంలోని వివిధ అవయవాలకు తగినంత ఆక్సిజన్, పోషకాలను అందజేయడం ద్వారా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ఎవరు ఎండుచేపలు తినకూడదు? (ప్రమాదాలు -- జాగ్రత్తలు)

ఎండుచేపలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, కొన్ని పరిస్థితులలో వాటిని తీసుకోకపోవడమే మంచిది.

గుండె జబ్బులు ఉన్నవారు: ఎండుచేపల్లో సోడియం (ఉప్పు) అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచే అవకాశం ఉంది. ఇది గుండె జబ్బులు ఉన్నవారికి చాలా ప్రమాదకరం. రక్తపోటును నియంత్రించాల్సిన వారు ఎండుచేపలను దూరంగా ఉంచడం ఉత్తమం.

మధుమేహం ఉన్నవారు: మధుమేహం ఉన్నవారు ఎండుచేపలను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, వారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే తీసుకోవాలి.

అలర్జీ సమస్యలు ఉన్నవారు: దద్దుర్లు, బొబ్బలు, దురద వంటి అలర్జీ సమస్యలు ఉన్నవారు ఎండుచేపలను తీసుకోకూడదు. చేపల ప్రోటీన్‌కు కొంతమందికి అలర్జీలు ఉండవచ్చు.

మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారు: అధిక సోడియం మూత్రపిండాలపై భారం పడుతుంది. మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారు ఎండుచేపలను తీసుకోకపోవడమే మంచిది.

ముఖ్యమైన వినియోగ మార్గదర్శకాలు

ఆహార కలయికలు: ఎండుచేపల వంటకాలను మజ్జిగ, పెరుగు లేదా పచ్చి కూరగాయలతో కలిపి తీసుకోకూడదు. ఈ కలయికలు జీర్ణ సమస్యలు లేదా అలర్జీలకు దారితీయవచ్చు.

జలుబు, దగ్గు, సైనస్, ఆస్తమా సమస్యలు ఉన్నవారు, తలకు నూనె రాసుకుని స్నానం చేసిన తర్వాత ఎండుచేపల కూరలను తీసుకోకూడదంటారు ఆయుర్వేద నిపుణులు.. దీనివల్ల శరీర శీతలీకరణ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది జలుబు ప్రమాదాన్ని పెంచుతుంది. కొంతమందికి జ్వరం కూడా రావచ్చంటున్నారు.

ఎండిన చేపలు శరీరానికి చాలా మేలు చేస్తాయి అనడంలో సందేహం లేదు. అయితే, ఏ ఆహారాన్నైనా అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఎండుచేపలను కూడా శరీరానికి తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అతిగా తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే, ఎండుచేపలను మీ ఆహారంలో చేర్చుకోవడానికి ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

## హోటళ్లు, రోడ్‌సైడ్ బండ్ల దగ్గర తింటున్న వారికి భారీ షాక్.



చపాతీలు, పూరీలు, నూనె పదార్థాల నుంచి ఆయిల్ పీల్చుకుంటుందని న్యూస్ పేపర్లపై వేసి ఇవ్వడం మనం నిత్యం చూస్తూనే ఉంటాం. కానీ, ఈ అలవాటు మన శరీరంలోకి స్లో పాయిజన్‌ను పంపుతోందని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఖీూూాూ×) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వార్తా పత్రికలలో ఆహారాన్ని ప్యాక్ చేయడం లేదా సర్వ్ చేయడంపై దేశవ్యాప్తంగా కఠినమైన నిషేధాన్ని విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. మరి అసలు పేపర్లలో ఆహారాన్ని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ముప్పులు పొంచి ఉన్నాయో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.

1. ప్రాణాంతకమైన ప్రింటింగ్ సిరా

వార్తా పత్రికలపై అక్షరాలను ముద్రించడానికి ఉపయోగించే సిరాలో లీడ్ (సీసం), కాడ్మియం, గ్రాఫైట్ వంటి భయంకరమైన రసాయనాలు మరియు భారీ లోహాలు ఉంటాయి.

వేడివేడి ఆహార పదార్థాలను, ముఖ్యంగా నూనెతో కూడిన బజ్జీలు లేదా సమోసాలను పేపర్‌పై ఉంచినప్పుడు.. ఆ వేడికి పేపర్ లోని సిరా కరిగి ఆహారంలోకి సులభంగా కలిసిపోతుంది. ఆ ఆహారాన్ని మనం తిన్నప్పుడు ఆ కెమికల్స్ నేరుగా మన కడుపులోకి చేరుకుంటాయి.

2. క్యాన్సర్ అంతర్గత అవయవాల దెబ్బతినడం:

ఎఫ్ఎస్ఎస్ఏఐ నివేదికల ప్రకారం.. వార్తా పత్రికల సిరాలో ఉండే బయో-యాక్టివ్ పదార్థాలు శరీరంలోకి చేరడం వల్ల జీర్ణక్రియ పూర్తిగా దెబ్బతింటుంది. దీర్ఘకాలం పాటు ఇలాంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, దీనివల్ల వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు విపరీతంగా పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

3. పిల్లలలో బుద్ధిమాంద్యం -- గర్భిణీలకు ప్రమాదం:

సిరాలో ఉండే లీడ్ కాలుష్యం ముఖ్యంగా చిన్న పిల్లల మెదడు ఎదుగుదలను దెబ్బతీస్తుంది. ఇది వారి ఐక్యూ లెవెల్స్ తగ్గడానికి కారణమవుతుంది.

అలాగే గర్భిణీ స్త్రీలు ఇటువంటి ఆహారాన్ని తింటే.. కడుపులోని పిండం ఎదుగుదలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

4. రీసైక్లింగ్ పేపర్లతో బ్యాక్టీరియా ముప్పు:

వార్తా పత్రికలను తయారు చేయడానికి ఉపయోగించే కార్డ్‌బోర్డ్, రీసైకిల్ పేపర్లలో అనేక రకాల రసాయనాలు, సాల్వెంట్లు ఉంటాయి. పైగా పాత పేపర్లు ఎక్కడెక్కడో తిరిగి, ఎంతో మంది చేతులు మారి దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా ఫంగస్‌తో నిండి ఉంటాయి. ఇవి నేరుగా ఆహారానికి అంటుకుని టైఫాయిడ్, గ్యాస్ట్రోఎరైటిస్ వంటి ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి.

5. ఎఫ్ఎస్ఎస్ఏఐ కఠిన ఆదేశాలు ఈ ప్రమాదాలను అరికట్టడానికి హోటళ్లు, స్వీట్ షాపులు, చాట్ బండలు, రోడ్‌సైడ్ టిఫిన్ సెంటర్ల వ్యాపారులు ఎవరూ కూడా ఆహారాన్ని ప్యాక్ చేయడానికి లేదా ప్లేట్లలో వేయడానికి న్యూస్ పేపర్లను ఉపయోగించకూడదని ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పష్టం చేసింది.

దీనికి ప్రత్యామ్నాయంగా ఫుడ్-గ్రేడ్ కంటైనర్లు, అరటి ఆకులు లేదా అధికారికంగా ధృవీకరించబడిన ప్యాకింగ్ మెటీరియల్స్ మాత్రమే వాడాలని ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు మరియు చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

ఆరోగ్యం అనేది మనం తినే ఆహారంలోనే కాదు.. దాన్ని ఏ పాత్రలో, ఎలాంటి ప్యాకింగ్‌లో తింటున్నామనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇకపై బయట తినేటప్పుడు వ్యాపారులు న్యూస్ పేపర్లు వాడుతుంటే నివారించడం మరియు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది.

గమనిక : ఇది కేవలం సమాచారం మాత్రమే. పైన పేర్కొన్న వివరాలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక మార్గదర్శకాలు, ప్రభుత్వ హెల్త్ అలర్టు వైద్య నిపుణుల విశ్లేషణల ప్రాతిపదికన అందించబడ్డాయి. వీటికి సంపూర్ణ శాస్త్రీయమైన ఆధారాలు ఉన్నాయి. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ సమాచారాన్ని అవగాహన కోసం మాత్రమే ప్రచురించడం జరిగింది. దీనికి సంస్థ ఎలాంటి బాధ్యత వహించదు.

## డిన్నర్ చేసిన తర్వాత పండ్లు తింటున్నారా?



పండ్లు ఆరోగ్యానికి వరప్రసాదాలు అనడంలో సందేహం లేదు. కానీ, వాటిని తినే 'సమయం' కూడా మన జీర్ణశక్తిని ప్రభావితం చేస్తుంది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎందుకు వస్తాయి? అసలు పండ్లు జీర్ణం కావడానికి ఎంత సమయం పడుతుంది? ఆరోగ్య నిపుణుల సలహాల ప్రకారం, మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పండ్లను ఎప్పుడు తీసుకోవాలి?సాధారణంగా పండ్లు మన శరీరంలో 20 నుంచి 40 నిమిషాల వ్యవధిలోనే జీర్ణం కావాలి. కానీ, మనం కడుపునిండా భోజనం చేసిన తర్వాత పండ్లను తింటే, అప్పటికే కడుపులో ఉన్న కొవ్వులు, కార్బోహైడ్రేట్లను అరిగించే పనిలో జీర్ణవ్యవస్థ బిజీగా ఉంటుంది. దీనివల్ల పండ్లు జీర్ణాశయంలోనే ఎక్కువ సేపు నిలిచిపోతాయి. ఈ జాప్యం వల్ల పండ్లలోని సహజ చక్కెరలు పులిసిపోయి, కడుపు ఉబ్బరం, గ్యాస్, అధిక తేన్పులు వంటి అసౌకర్యాలకు దారితీస్తాయి.

ఏ పండ్లు తినాలి? ముఖ్యంగా ఆపిల్స్, మామిడి పండ్లు, పుచ్చకాయల వంటి వాటిలో 'ఫ్రక్టోజ్' అనే సహజ చక్కెర ఎక్కువగా ఉంటుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 208 క్రిష్ణా మంగళవారం 30- 06 - 2026 పేజీలు : 4 వెల. 2









## ఘనంగా కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు





**విజయవాడ స్పోర్ట్స్, జూన్ 29 (క్రైం కౌంటర్ న్యూస్ )** కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని సత్యనారాయణపురం రైల్వే క్రీడా ప్రాంగణంలో సోమవారం సాయంత్రం జూనియర్ బాలబాలికల కృష్ణాజిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు ఘనంగా నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్టమొదటి అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు , జిల్లా షూటింగ్ మాల్ సంఘ కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. ఈ ఎంపికులకు జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని విజయ్ తెలిపారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను కడప జిల్లాలోని పులివెందులలో జులై 11 , 12 తేదీలలో జరగబోయే తొమ్మిదవ రాష్ట్రస్థాయి పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. షూటింగ్ బాల్ క్రీడను క్రమం తప్పకుండా అభ్యసన చేసి జిల్లా ,రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ఆసియా షూటింగ్ క్రీడలలో, ప్రపంచ కప్ షూటింగ్ బాల్ పోటీలలో అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే లోకో పైలట్ ఫణి, అంతర్జాతీయ షూటింగ్ బాల్ పతాక విజేత హనీత్ నాగ్, సీనియర్ క్రీడాకారులు కందుబుక్త సింధూర సాహితీ, షైక్ ఆశ తదితరులు పాల్గొన్నారు

## తండ్రి హత్య కేసులో కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష..

### - పోలీసుల దర్యాప్తుకు ఫలితం



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడు పద్మటి అశోక్ రెడ్డి (32)కు సంగారెడ్డి నాల్గవ అదనపు జిల్లా ఒ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.2,200 జరిమానా విధించింది. భూమి అమ్మకం విషయంలో తలెత్తిన వివాదంతో తన తండ్రి పద్మటి మాధవరెడ్డిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసులు శాస్త్రీయ ఆధారాలతో పటిష్టమైన సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానంలో సమర్పించగా, ప్రభుత్వ న్యాయవాది సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష పడింది. ఈ కేసులో కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ న్యాయవాదిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.


## కిసాన్ ఛాయిస్ బెస్ట్ డీలర్ అవార్డు అందుకుంటున్న అట్లూరి



**గన్నవరం, జూన్ 29(క్రైం కౌంటర్ న్యూస్)** ప్రముఖ వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ పనిముట్ల తయారీ సంస్థ మహాలక్ష్మి ఇండస్ట్రీస్ ( కిసాన్ ఛాయిస్) నుండి హనుమాన్ జంక్షన్ అన్నపూర్ణ ఎంటర్ ప్రైజెస్ యజమాని అట్లూరి రాజశేఖర్ బెస్ట్ డీలర్ అవార్డు అందుకున్నారు. కిసాన్ ఛాయిస్ డీలర్స్ సమావేశం ఆదివారం మంగళగిరిలోని సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈసందర్బంగా మహాలక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత బిట్ర రఘు ప్రసాద్ రైతుల సేవలో ఉత్తమ ప్రతిభకనపరచిన పలువురు డీలర్లను సన్మానించారు. ఈసందర్బంగా అట్లూరి కి జ్ఞాపికతో సత్కరించి ఉత్తమ డీలర్ అవార్డు అందచేశారు. ఈ సందర్బంగా రఘు ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు తక్కువధరకు నాణ్యమైన వ్యవసాయ యంత్రాలను అందించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. తమ సంస్థపై రైతులకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని చెప్పారు. రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందన్న నమ్మకంతో తమ సంస్థ ఎన్నో ఏళ్లుగా రైతులకు అవసరమైన యాంత్రిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నామని తెలిపారు. తమ సంస్థను, డీలర్ లను అందరిస్తున్న రైతులకు ధన్యవాదములు తెలిపారు. హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా తక్కువ ధరకు నాణ్యమైన స్ప్రేయర్లు, వ్యవసాయ యంత్రాలు విక్రయిస్తూ రైతుల ఆధారాభిమానాలను పొందిన రాజశేఖర్ ను ఈ సందర్బంగా పలువురు అభినదించారు. ఈకార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా న్యాల్కల్‌లో ఘనంగా ఎరువాక పండుగ

### -హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు.. తోరణం కట్టి తెంపే ఆచారంతో వ్యవసాయ పనులకు శ్రీకారం





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా న్యాల్కల్ మండల కేంద్రంలో తెలుగు రైతుల సాంప్రదాయ వ్యవసాయ పండుగైన ఎరువాక పండుగను సోమవారం రైతులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ మందిరం వద్ద రైతులు, గ్రామ పెద్దలు కలిసి ఎద్దులను శుభ్రపరిచి రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నాగళ్లు, ఇతర వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి భూమాత ఆశీస్సులు కోరారు. అనంతరం సంప్రదాయం ప్రకారం తోరణం కట్టి తెంపే ఆచారాన్ని నిర్వహించారు. ఈ ఆచారాన్ని వ్యవసాయానికి తొలి అడుగుగా భావిస్తూ, ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు భగవంతుడిని ప్రార్థించారు. ఎరువాక పండుగ రైతు సంస్కృతికి ప్రతీకగా, వ్యవసాయ సంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పే పండుగగా రైతులు పేర్కొన్నారు. గ్రామంలోని రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## తుదిశ్వాస విడిచిన గుండెలమీద టీడీపీ జెండా ఉండాలన్న గోగులమూడి వెంకన్న




**చిన్న అవుటపల్లి, జూన్ 29 (క్రైం కౌంటర్ న్యూస్ )** టీడీపీ స్థాపన నుండి కార్యకర్తగా కొనసాగుతున్న గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లి గ్రామానికి చెందిన గోగులమూడి వెంకటేశ్వర రావు (వెంకన్న ) ఇటీవలే స్వర్గస్తులయ్యారు. తుది శ్వాస విడిచిన ఇటువంటి కరుడుగట్టిన టీడీపీ కార్యకర్త గుండెలపై టీడీపీ జెండా ఉండాలని గ్రామస్తులు టీడీపీ జెండాను పెట్టారు. స్వర్గీయ నందమూరి రామారావు అన్నా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నా వెంకన్న కు అమితామైన గౌరవమని పలువురు గ్రామస్తులు కొనియాడారు. అనంతరం వారి కుమారులు గోగులమూడి విజయ్, నరేష్, సాయి గ్రామస్తులకు ప్రేమ పూర్వక ఆదరణ కూడిక, విందు ఏర్పాటు చేసారు . మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు పాల్గొని వెంకన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పెద్దలు గోగులమూడి రత్న బాబు, దుర్గారావు, నీలం చిన్నోడు, మాల మహానాడు సభ్యులు అంథోని, భాస్కర్ తదితరులు కూడా వెంకన్నకు నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ టీడీపీ టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ జెండా కార్యకర్తల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారి పట్ల, పార్టీ కోసం జీవితాంతం పనిచేసిన వారి పట్ల పార్టీ నాయకత్వం, క్యాడర్ చూపే గౌరవానికి ఈ మాటలు అద్దం పడతాయని అన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు.

### రెండు సబ్‌స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** :వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ లక్ష్మీనారాయణ తెలిపారు.సోమవారం రాజీవ్ స్వగృహ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో అధిక లోడ్‌తో పనిచేస్తున్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 8 ఎంవీఏగా అప్‌గ్రేడ్ చేశారు. అలాగే హనుమాన్‌నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 12.5 ఎంవీఏ సామర్థ్యానికి పెంచారు.ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న ప్రాంతాల్లో లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని చెప్పారు. దీంతో వినియోగదారులకు తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రొటెక్షన్ డీఈ హేమానంద్, సరూర్‌నగర్ ఆపరేషన్ డీఈ ఫర్హత్ అలీ, లైన్స్ డీఈ వేణుగోపాల్, ఏడీఈలు హనుమంతు, రమేష్, ఉదయ్‌కుమార్, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డిపై సీఎం వ్యాఖ్యలు సరికాదు

## : బడుగుల లింగయ్య యాదవ్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:**నల్లగొండ సభలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.బడుగుల మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు. బూతుపురాణాలతో సీఎం హోదాను దిగజార్చుతున్నారు. ఉమ్మడి జిల్లా రూపురేఖలు మార్చిన ఘనత మా జగదీష్ రెడ్డిది అని అన్నారు.కేసీఆర్ హయాంలో పదేండ్లు మంత్రిగా జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తుంది. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏందో చెప్తారా? సీఎం హోదాలో రేవంత్ రెడ్డి రెండుసార్లు వచ్చి ఏమన్నా ఇచ్చిండా? పదేండ్లు మంత్రిగా జగదీష్ రెడ్డి ఏం చేసిండో గంటల తరబడి చెబుతాం. కాంగ్రెస్‌వాళ్లు చేసిన అభివృద్ధి ఒక్కటన్నా చెప్పగలరా..?అని ప్రశ్నించారు.పేమెంట్ ముఖ్యమంత్రి మా అభివృద్ధి నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. బూతుపురాణాల రేవంత్ మాటలకు ప్రజలు చీదరించుకుంటున్నారు. ఖబర్దార్ రేవంత్.. నోరు అదుపులో పెట్టుకో మరోమారు మా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం. మా నాయకుల మీద ఏడుపు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టు అని బడుగుల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైవి,అన్నపూర్ణ, మారిపెద్ది శ్రీనివాస్,పుట్టా కిషోర్, ఉప్పల ఆనంద్, జీడి బిక్షం,నెమ్మాది బిక్షం,అనిల్ రెడ్డి,నర్సింహా రావు, బైరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** గతంలో మూతపడిన భువనగిరి మండలం బాలంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) బొల్లారం భిక్షపతి పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సహకరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. పునఃప్రారంభమైన పాఠశాలకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల నియామకం తదితర ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. గ్రామ సర్పంచ్ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి, మండల విద్యాధికారి ఆర్. రంగరాజన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. అండాలు, ఉపసర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు, సీఆర్పీ అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

## జూలై 10న పోలింగ్.. 2 నుంచి నామినేషన్లు.




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** రాష్ట్ర చేనేత సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో స్థానిక కాటన్ చేనేత సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి కె. సురేష్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జెల్ల వెంకటేష్‌కు ధ్రువీకరించిన ఓటరు జాబితాను అందజేశారు.జూలై 2 నుంచి 4 వరకు నామినేషన్ల స్వీకరణ, 5న పరిశీలన, 6న నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా విడుదలతో పాటు ఎన్నికల గుర్తుల కేటాయింపు చేపట్టనున్నట్లు తెలిపారు. జూలై 10న పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. తుది ఫలితాల ప్రకటన అనంతరం మూడు రోజుల్లో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.సంఘంలో మొత్తం 9 డైరెక్టర్ స్థానాలు ఉండగా, వాటిలో 7 జనరల్, 2 మహిళలకు కేటాయించినట్లు తెలిపారు. నామినేషన్ ఫీజు రూ.750గా నిర్ణయించామని, అభ్యర్థులు ప్రతిపాదకులతో కలిసి స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పించాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్‌ను తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శనకు ఉంచామని, ఓటర్లు జాబితాను పరిశీలించుకోవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పెండెం వేణు, కార్యదర్శి దొంత నాగరాజు, వనం నరసింహ, పెండెం బాహన్ ఋషి, గంజి అశోక్, కైరం కొండ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందు నేనే కడతా... తర్వాత ప్రజలను అడుగుతా..!

### తెలంగాణకు ఆదర్శమంటూ ప్రశంసలు.

### ఆచరణే ఆదర్శం.. రూ.11,251 పన్ను స్వయంగా చెల్లించిన సర్పంచ్ ఈడేం రాధా శ్రీనివాస్.



గ్రామ పంచాయతి కార్యాలయము, వెల్లంకి.
మం॥ రామన్నపేట, జిల్లా యాదాద్రి భువనగిరి. (తెలంగాణ)
రశీదు
నెం. 1538 తేది. 4/6/2026
శ్రీమతి/శ్రీ. [illegible]
తండ్రి/భర్త. [illegible] కబ్జాదారు/ పట్టాదారు గారి
నుండి ఈ దిగువ సుదహరించిన బాపతు నగదు ముట్టినవి. Ast No. 704
ఇంటి నెం. 5-95 సం. 2026 నుండి 2027 వరకు

| క్ర.సం. | వివరములు | బకాయి రూ॥ పై॥ | ప్రస్తుతం రూ॥ పై॥ | మొత్తం రూ॥ పై॥ |
|---|---|---|---|---|
| 1. | ఇంటి పన్ను | — | 10351=00 | 10351=00 |
| 2. | లైబ్రరి సెస్సు | — | 900=00 | 900=00 |
| 3. | నెలసరి నీటి పన్ను | - | | |
| 4. | PWS విరాళములు | - | | |
| 5. | PWS డిపాజిట్ | - | | |
| 6. | లైసెన్సు ఫీజు | - | | |
| 7. | బందెల ఫీజు | - | | |
| 8. | రహదారి ఫీజు | - | | |
| 9. | గృహ నిర్మాణం అనుమతి ఫీజు | - | | |
| 10. | ఆస్తి మార్పిడి ఫీజు | - | | |
| 11. | వేలములు | - | | |
| 12. | ధృవీకరణ సర్వీస్ ట్యాక్స్ | - | | |
| 13. | విరాళములు | - | | |
| 14. | ఇతరములు | - | | |
| | మొత్తము | | 11251=00 | 11251=00 |

అక్షరాల రూ॥ [illegible] ముట్టినవి.
చెల్లించినవారి సంతకం. బిల్ కలెక్టర్ పంచాయతి కార్యదర్శి గ్రా. పం. వెల్లంకి.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:** పన్నులు కట్టాలని ప్రజలకు చెప్పే ముందు.. తానే ముందుగా ఆచరించి చూపించారు ఎల్లంకి మేజర్ గ్రామపంచాయతీ



సర్పంచ్ ఈడేం రాధా శ్రీనివాస్. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఎల్లంకి గ్రామానికి చెందిన ఆయన తన ఇంటికి సంబంధించిన రూ.11,251 ఇంటి పన్నును స్వయంగా చెల్లించి ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారు. ప్రజల నుంచి పన్నులు వసూలు చేయాలంటే ముందుగా ప్రజాప్రతినిధులే బాధ్యతగా తమ పన్నులు చెల్లించాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ చర్యపై గ్రామస్తులు, స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తూ, "తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని గ్రామపంచాయతీలకు ఆదర్శంగా నిలిచే నిర్ణయం ఇది" అని అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఈడేం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీల ఆర్థిక స్వావలంబనకు ఇంటి పన్నులు ప్రధాన ఆధారమని చెప్పారు. ప్రతి ఇంటి యజమాని సకాలంలో పన్నులు చెల్లిస్తే గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, రహదారులు వంటి అభివృద్ధి పనులు మరింత వేగంగా చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

"ప్రజలకు చెప్పే ముందు ప్రజాప్రతినిధులే ఆచరించాలి.. అప్పుడే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# కేజీబీవీల్లో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి.

### విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలి: అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:**కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థినులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతితో కలిసి కేజీబీవీ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పూర్తికాని పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పాఠశాలల పరిసరాల్లో వీధి కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా గడువులోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్లక్ష్యం




వహించిన అధికారులపై చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికే 'ఇందిరమ్మ మహిళా శక్తి'

### - మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

### - చౌటుప్పల్‌లో ఘనంగా 'ఇందిరమ్మ మహిళా శక్తి' చీరల పంపిణీ

### -మొదటి విడతగా 192 మంది మహిళలకు అందజేత




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:**మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టిందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, చైర్‌పర్సన్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి, వారి అభ్యున్నతికి పురపాలక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 618 సంఘాలకు గాను, మొదటి విడతలో భాగంగా 20 మహిళా సంఘాలలోని సుమారు 192 మంది సభ్యులకు ఆమె చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ తమ వార్డుల మహిళా సంఘాల సభ్యులకు చీరలను అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనేదే ప్రభుత్వ ఆశయమని, ఒక మహిళా చైర్‌పర్సన్‌గా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, షాదీఖానా చైర్మన్ కరీం, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, రిసోర్స్ పర్సన్స్ (ఆర్‌పీలు), మెప్మా సిబ్బంది, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మహిళా సంఘాల లీడర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:సమాజ సేవలో ముందుంటూ చౌటుప్పల్ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని లయన్స్ క్లబ్ నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు కొనియాడారు. సోమవారం వలిగొండ రోడ్డులోని లయన్స్ భవనంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ 'సేవ' 11వ ప్రమాణ స్వీకార ఉత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి, వేలాది మందికి ఉచిత పరీక్షలు చేయడం జిల్లాలోనే మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎండి. అత్తార్ పాషా, కార్యదర్శిగా దాచేపల్లి రాజు, కోశాధికారిగా బత్తిని రఘులతో ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోడె సతీష్ ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్‌లో సభ్యురాలిగా ఉ ండడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, పోలోజు శ్రీనివాస చారి, గోషిక కరుణాకర్, మొగుదాల రమేష్, బాచుపల్లి రవీందర్, తిరందాస్ జగన్నాథ్, సిలివేరు మంగయ్య, ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొసనం రాంరెడ్డి, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్, తిరుమలరెడ్డి, గోపగోనీ లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను, భాస్కర్ రెడ్డి, పనిందర్, పోలోజు రాజు, శ్రీనివాస చారి, వనం రాజు, వేముల నరసింహా, సత్యనారాయణ చారి, కాంశెట్టి భాస్కర్, అనిల్, ప్రతాపరెడ్డి, సంపూర్ణ చారి పాల్గొన్నారు.

# తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రకటింపు..





- రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బైండ్ల కృష్ణ
- రాష్ట్ర కార్యదర్శిగా మన్నే నాగేష్
- రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మన్నే పోచయ్య నియామకం

క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్, జాతీయ సంయుక్త కార్యదర్శి తమ్మాలి సంగమేశ్వర్, జాతీయ ప్రచార కార్యదర్శి కర్చల సంగమేశ్వర్, జాతీయ కమిటీ సభ్యుడు వి. వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సంఘం రాష్ట్ర కమిటీ నియామకాలను ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బైండ్ల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శిగా మన్నే నాగేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మన్నే పోచయ్య, రాష్ట్ర సలహాదారుగా బేగరి సంగమేశ్వర్‌లను నియమించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేష్ నూతనంగా నియమితులైన రాష్ట్ర పదాధికారులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పదాధికారులు తమపై ఉంచిన నమ్మకానికి జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.

# మారుమూల నారాయణఖేడ్‌లో ఆధునిక వైద్య సేవలకు నాంది..

## -తొలి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం






క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: : ఉమ్మడి మెదక్ జిల్లాలోని వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ఇప్పటివరకు మెరుగైన వైద్య సేవల కోసం బీదర్, సంగారెడ్డి, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. అత్యవసర పరిస్థితుల్లో కూడా దూర ప్రాంతాలకు ప్రయాణించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అయితే ఇప్పుడు నారాయణఖేడ్‌లోని సై లార్క్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ఎంతో ఊరట లభిస్తోంది. ఈ క్రమంలో ప్రముఖ ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ పి. రోహిత్ రాథోడ్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాల వృద్ధురాలికి పూర్తి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ రాథోడ్ మాట్లాడుతూ నారాయణఖేడ్ వంటి మారుమూల ప్రాంతంలోనే ఈ తరహా శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం ఈ ప్రాంత ప్రజలకు సువర్ణ అవకాశమని, ఇకపై మెరుగైన వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సై లార్క్ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహించిన తొలి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం కావడానికి సహకరించిన వైద్యులు, నిర్వహణ బృందం, ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ, నిర్వహణ సంచాలకుడు బేమర రవికిరణ్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయిపల్లిలో యువత ఆధ్వర్యంలో విజయవంతమైన రక్తదాన శిబిరం




క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29: సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం రాయిపల్లి గ్రామంలో యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం పట్ల అవగాహన పెంచడం, అత్యవసర సమయాల్లో రక్త కొరతను నివారించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 25 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రక్తదానం మహాదానం అని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాకీర్, అసద్, హాశం, అహ్మద్, రెహ్మాన్, ఇర్ఫాన్, అమీర్, ఇస్మాయిల్, ఓం ప్రకాష్, ప్రశాంత్, జుబేర్, రిజ్వాన్, అమన్, ఆసిఫ్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# "రాజగోపాల్ రెడ్డి దానకర్ణుడు.. నేను రూ.50 వేలే ఇవ్వగలను"

## మంత్రి వెంకట్ రెడ్డి సరదా వ్యాఖ్యలు వైరల్.



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:మునుగోడుకు చెందిన ఓ మహిళకు ప్రభుత్వం తరపున రూ.50 వేల ఆర్థిక సాయం అందజేసిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. గురించి ప్రస్తావిస్తూ మంత్రి సరదాగా మాట్లాడారు.

"నా తమ్ముడు రాజగోపాల్ రెడ్డి దానకర్ణుడు. ఆయన ఉండగా నేనేం చేయగలను. నా దగ్గర డబ్బులు ఏం లేవు. నేనే గవర్నమెంట్ క్వార్టర్స్‌లో ఉంటున్నా. నేనైతే రూ.50 వేల సాయం చేస్తా. అదే రాజగోపాల్ రెడ్డిని అడుగు.. అన్ని చూసుకుంటాడు" అంటూ వ్యాఖ్యానించారు.

మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు అక్కడున్న వారిలో నవ్వులు పూయించగా, కార్యక్రమానికి హాజరైన వారు చప్పట్లతో స్వాగతించారు. ప్రస్తుతం మంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు, పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన..మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్



క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ సోమవారం తన నివాసంలో పెద్ద శంకరంపేట్ మండలం, నారాయణఖేడ్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బసపూర్ కిష్టారెడ్డికి రూ.51 వేలు, గుంట మనోజ్ఞకు రూ.60 వేలు, మహేంద్రకర్ సంధ్యకు రూ.60 వేలు, గొలి అంబాజీకి రూ.1 లక్ష 20 వేలు, సనకు రూ.36 వేలు, దిగ్వాల్ సౌజన్యకు రూ.16 వేలు, కులకర్ణి సునీతకు రూ.60 వేలు చొప్పున ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల విభాగం అధ్యక్షుడు సాయిలు పటేల్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివకాంత్ పటేల్, మనూర్ మండల అధ్యక్షుడు సుభాష్ పటేల్, మున్సిపల్ సభ్యుడు వివేకానంద మహేందర్, సహనియామక సభ్యుడు శెట్టి శంకర్‌తో పాటు పండు, కొండల్ రెడ్డి, దత్తు రెడ్డి, లాతిఫ్ షెట్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదుల పరిశీలన

త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ ఆదేశం




క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 29:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులతో ఎస్పీని ప్రత్యక్షంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను ఎస్పీ శ్రద్ధగా విన్నారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సినిమా



## హీరో వేణు కామెంట్స్ వైరల్

1999లో స్వయం వరం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు తొట్టెంపూడి వేణు. మొదటి సినిమతోనే మంచి సాలిడ్ హిట్ అందుకున్నాడు. హీరో గానూ ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఆ తర్వాత కూడా మనసుపడ్డాను కానీ, చిరునవ్వుతో, వీడెక్కడి మొగుడండి?, హనుమాన్ జంక్షన్, కళ్యాణ రాముడు, పెళ్ళాం ఊరెళితే, ఖుషీ ఖుషీగా, చెప్పవే చిరుగాలి, సదా మీ సేవలో, అల్లరే అల్లరి, బహుమతి, గోపి గోపిక గోదావరి ఇలా పలు హిట్ సినిమాల్లో నటించాడు వేణు. రాజేంద్రప్రసాద్ తరహాలోనే కామెడీ హీరోగా తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువయ్యాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే వెంకటేష్ చింతకాలయ రవి, ఎన్టీఆర్ దమ్ము లాంటి సినిమాల్లో సహాయక నటుడిగానూ మెప్పించాడు వేణు. అయితే 2013 తర్వాత ఇండస్ట్రీకి పూర్తిగా దూరమైపోయాడు వేణు. చేసిన సినిమాలన్నీ ఫెయిల్ అవ్వడంతో కొద్దిగా గ్యాప్ తీసుకున్నాడు. అయితే 2022లో రామారావు ఆన్ డ్యూటీ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చాడీ ట్యాలెంటెడ్ హీరో. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆయన సీఐ మురళి అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించాడు. సినిమాలో వేణుకు స్క్రీన్ స్పేస్ బాగానే దక్కినప్పటికీ రిజల్ట్ మాత్రం దెబ్బేసింది. రామారావు ఆన్ డ్యూటీ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. దీంతో తన రీఎంట్రీ ఘనంగా ప్రారంభించాలనుకున్న వేణు బాగా నిరాశ చెందాడు.అయితే రామారావు ఆన్ డ్యూటీ సినిమాపై ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశాడు వేణు తొట్టెంపూడి. ఆ చిత్ర దర్శకుడు, నిర్మాత తనను ఇబ్బంది పెట్టడం వల్లే తనకు ఇష్టం లేకపోయినా, మొహమాటానికి పోయి ఆ పాత్ర చేయాల్సి వచ్చిందని షాకింగ్ విషయం బయట పెట్టాడు' నిజానికి నేను చాలా కాలం తర్వాత వెండితెరపైకి వస్తున్నప్పుడు చాలా బెటర్ క్యారెక్టర్‌తో రావాలని ప్లాన్ చేసుకున్నాను. కానీ రామారావు ఆన్ డ్యూటీ సినిమా దర్శకుడు, నిర్మాత నన్ను తీవ్రంగా పెట్టారు. నాకు ఆ పాత్ర చేయడం అస్సలు ఇష్టం లేదు. అయినా కేవలం మొహమాటానికి పోయి ఓకే అనాల్సి వచ్చింది. ఒక్కోసారి ఇండస్ట్రీలో ఇలాంటి మొహమాటాల వల్ల సినిమాలు చేయాల్సి వస్తుంది. మూవీ సక్సెస్ అయితే ఒకే. ఫలితం తేడా కొడితే కెరీర్ మళ్లీ వెనక్కి అడుగు వేస్తుంది' అని వేణు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.



# ఎండు చేపలతో ఈ వ్యాధులకు బై బై చెప్పొచ్చు.



ఎండుచేపలు.. చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. ఎండు చేపలను వివిధ వంటకాల్లో ఉపయోగించి రుచిని ఆస్వాదిస్తుంటారు. అయితే, ఈ రుచికరమైన ఆహార పదార్థం కేవలం నోటికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. కానీ, కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఎండుచేపలను తీసుకోవడం మానుకోవాలి, లేదంటే జాగ్రత్తలు పాటించాలి. ఎండుచేపల వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం..

ఎండుచేపల ఆరోగ్య ప్రయోజనాలు

ఎండుచేపల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలోపేతం చేయడానికి, దంతాల ఆరోగ్యాన్ని కాపాడటానికి కీలకపాత్ర పోషిస్తాయి. ఎముకల సాంద్రతను పెంచి, వయస్సుతో పాటు వచ్చే ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలను నివారించడంలో ఇవి సహాయపడతాయి.

ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా శరీరం అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షించబడుతుంది. జలుబు, దగ్గు వంటి సాధారణ ఆరోగ్య సమస్యల నుండి త్వరగా కోలుకోవడానికి కూడా ఇవి తోడ్పడతాయి.

మహిళల ఆరోగ్యానికి ఎండుచేపలు ప్రత్యేకించి మేలు చేస్తాయి. మూత్రాశయం, గర్భాశయం, గర్భాశయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో ఇవి సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా, బాలింతలు ఎండుచేపలను తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. ఇందులో ఉండే పోషకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. శరీరంలోని వివిధ అవయవాలకు తగినంత ఆక్సిజన్, పోషకాలను అందజేయడం ద్వారా మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

ఎవరు ఎండుచేపలు తినకూడదు? (ప్రమాదాలు -- జాగ్రత్తలు)

ఎండుచేపలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, కొన్ని పరిస్థితులలో వాటిని తీసుకోకపోవడమే మంచిది.

గుండె జబ్బులు ఉన్నవారు: ఎండుచేపల్లో సోడియం (ఉప్పు) అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచే అవకాశం ఉంది. ఇది గుండె జబ్బులు ఉన్నవారికి చాలా ప్రమాదకరం. రక్తపోటును నియంత్రించాల్సిన వారు ఎండుచేపలను దూరంగా ఉంచడం ఉత్తమం.

మధుమేహం ఉన్నవారు: మధుమేహం ఉన్నవారు ఎండుచేపలను తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, వారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే తీసుకోవాలి.

అలర్జీ సమస్యలు ఉన్నవారు: దద్దుర్లు, బొబ్బలు, దురద వంటి అలర్జీ సమస్యలు ఉన్నవారు ఎండుచేపలను తీసుకోకూడదు. చేపల ప్రోటీన్‌కు కొంతమందికి అలర్జీలు ఉండవచ్చు.

మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారు: అధిక సోడియం మూత్రపిండాలపై భారం పడుతుంది. మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారు ఎండుచేపలను తీసుకోకపోవడమే మంచిది.

ముఖ్యమైన వినియోగ మార్గదర్శకాలు

ఆహార కలయికలు: ఎండుచేపల వంటకాలను మజ్జిగ, పెరుగు లేదా పచ్చి కూరగాయలతో కలిపి తీసుకోకూడదు. ఈ కలయికలు జీర్ణ సమస్యలు లేదా అలర్జీలకు దారితీయవచ్చు.

జలుబు, దగ్గు, సైనస్, ఆస్తమా సమస్యలు ఉన్నవారు, తలకు నూనె రాసుకుని స్నానం చేసిన తర్వాత ఎండుచేపల కూరలను తీసుకోకూడదంటారు ఆయుర్వేద నిపుణులు.. దీనివల్ల శరీర శీతలీకరణ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది జలుబు ప్రమాదాన్ని పెంచుతుంది. కొంతమందికి జ్వరం కూడా రావచ్చంటున్నారు.

ఎండిన చేపలు శరీరానికి చాలా మేలు చేస్తాయి అనడంలో సందేహం లేదు. అయితే, ఏ ఆహారాన్నైనా అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఎండుచేపలను కూడా శరీరానికి తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అతిగా తీసుకోవడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. మీకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే, ఎండుచేపలను మీ ఆహారంలో చేర్చుకోవడానికి ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

# హోటళ్లు, రోడ్‌సైడ్ బండ్ల దగ్గర తింటున్న వారికి భారీ షాక్.



చపాతీలు, పూరీలు, నూనె పదార్థాల నుంచి ఆయిల్ పీల్చుకుంటుందని న్యూస్ పేపర్లపై వేసి ఇవ్వడం మనం నిత్యం చూస్తూనే ఉంటాం. కానీ, ఈ అలవాటు మన శరీరంలోకి స్లో పాయిజన్‌ను పంపుతోందని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఖీూూ×) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వార్తా పత్రికలలో ఆహారాన్ని ప్యాక్ చేయడం లేదా సర్వ్ చేయడంపై దేశవ్యాప్తంగా కఠినమైన నిషేధాన్ని విధిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. మరి అసలు పేపర్లలో ఆహారాన్ని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ముప్పులు పొంచి ఉన్నాయో ఇప్పుడు పూర్తి వివరంగా తెలుసుకుందాం.

1. ప్రాణాంతకమైన ప్రింటింగ్ సిరా

వార్తా పత్రికలపై అక్షరాలను ముద్రించడానికి ఉపయోగించే సిరాలో లీడ్ (సీసం), కాడ్మియం, గ్రాఫైట్ వంటి భయంకరమైన రసాయనాలు మరియు భారీ లోహాలు ఉంటాయి.

వేడివేడి ఆహార పదార్థాలను, ముఖ్యంగా నూనెతో కూడిన బజ్జీలు లేదా సమోసాలను పేపర్‌పై ఉంచినప్పుడు.. ఆ వేడికి పేపర్ లోని సిరా కరిగి ఆహారంలోకి సులభంగా కలిసిపోతుంది. ఆ ఆహారాన్ని మనం తిన్నప్పుడు ఆ కెమికల్స్ నేరుగా మన కడుపులోకి చేరుకుంటాయి.

2. క్యాన్సర్ అంతర్గత అవయవాల దెబ్బతినడం:

ఎఫ్ఎస్ఎస్ఏఐ నివేదికల ప్రకారం.. వార్తా పత్రికల సిరాలో ఉండే బయో-యాక్టివ్ పదార్థాలు శరీరంలోకి చేరడం వల్ల జీర్ణక్రియ పూర్తిగా దెబ్బతింటుంది.

దీర్ఘకాలం పాటు ఇలాంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, దీనివల్ల వివిధ రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు విపరీతంగా పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

3. పిల్లలలో బుద్ధిమాంద్యం -- గర్భిణీలకు ప్రమాదం:

సిరాలో ఉండే లీడ్ కాలుష్యం ముఖ్యంగా చిన్న పిల్లల మెదడు ఎదుగుదలను దెబ్బతీస్తుంది. ఇది వారి ఐక్యూ లెవెల్స్ తగ్గడానికి కారణమవుతుంది.

అలాగే గర్భిణీ స్త్రీలు ఇటువంటి ఆహారాన్ని తింటే.. కడుపులోని పిండం ఎదుగుదలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు.

4. రీసైక్లింగ్ పేపర్లతో బ్యాక్టీరియా ముప్పు:

వార్తా పత్రికలను తయారు చేయడానికి ఉపయోగించే కార్డ్‌బోర్డ్, రీసైకిల్ పేపర్లలో అనేక రకాల రసాయనాలు, సాల్వెంట్లు ఉంటాయి. పైగా పాత పేపర్లు ఎక్కడెక్కడో తిరిగి, ఎంతో మంది చేతులు మారి దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా ఫంగస్‌తో నిండి ఉంటాయి. ఇవి నేరుగా ఆహారానికి అంటుకుని టైఫాయిడ్, గ్యాస్ట్రోఎంటెరైటిస్ వంటి ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి.

5. ఎఫ్ఎస్ఎస్ఏఐ కఠిన ఆదేశాలు ఈ ప్రమాదాలను అరికట్టడానికి హోటళ్లు, స్వీట్ షాపులు, చాట్ బండలు, రోడ్‌సైడ్ టిఫిన్ సెంటర్ల వ్యాపారులు ఎవరూ కూడా ఆహారాన్ని ప్యాక్ చేయడానికి లేదా ప్లేట్లలో వేయడానికి న్యూస్ పేపర్లను ఉపయోగించకూడదని ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పష్టం చేసింది.

దీనికి ప్రత్యామ్నాయంగా ఫుడ్-గ్రేడ్ కంటైనర్లు, అరటి ఆకులు లేదా అధికారికంగా ధృవీకరించబడిన ప్యాకింగ్ మెటీరియల్స్ మాత్రమే వాడాలని ఆదేశించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై భారీ జరిమానాలు మరియు చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

ఆరోగ్యం అనేది మనం తినే ఆహారంలోనే కాదు.. దాన్ని ఏ పాత్రలో, ఎలాంటి ప్యాకింగ్‌లో తింటున్నామనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఇకపై బయట తినేటప్పుడు వ్యాపారులు న్యూస్ పేపర్లు వాడుతుంటే నివారించడం మరియు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది.

గమనిక : ఇది కేవలం సమాచారం మాత్రమే. పైన పేర్కొన్న వివరాలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిక మార్గదర్శకాలు, ప్రభుత్వ హెల్త్ అలర్టు వైద్య నిపుణుల విశ్లేషణల ప్రాతిపదికన అందించబడ్డాయి. వీటికి సంపూర్ణ శాస్త్రీయమైన ఆధారాలు ఉన్నాయి. ప్రజారోగ్యం దృష్ట్యా ఈ సమాచారాన్ని అవగాహన కోసం మాత్రమే ప్రచురించడం జరిగింది. దీనికి సంస్థ ఎలాంటి బాధ్యత వహించదు.

# డిన్నర్ చేసిన తర్వాత పండ్లు తింటున్నారా?



పండ్లు ఆరోగ్యానికి వరప్రసాదాలు అనడంలో సందేహం లేదు. కానీ, వాటిని తినే 'సమయం' కూడా మన జీర్ణశక్తిని ప్రభావితం చేస్తుంది. భోజనం తర్వాత పండ్లు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎందుకు వస్తాయి? అసలు పండ్లు జీర్ణం కావడానికి ఎంత సమయం పడుతుంది? ఆరోగ్య నిపుణుల సలహాల ప్రకారం, మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పండ్లను ఎప్పుడు తీసుకోవాలి?సాధారణంగా పండ్లు మన శరీరంలో 20 నుంచి 40 నిమిషాల వ్యవధిలోనే జీర్ణం కావాలి. కానీ, మనం కడుపునిండా భోజనం చేసిన తర్వాత పండ్లను తింటే, అప్పటికే కడుపులో ఉన్న కొవ్వులు, కార్బోహైడ్రేట్లను అరిగించే పనిలో జీర్ణవ్యవస్థ బిజీగా ఉంటుంది. దీనివల్ల పండ్లు జీర్ణాశయంలోనే ఎక్కువ సేపు నిలిచిపోతాయి. ఈ జాప్యం వల్ల పండ్లలోని సహజ చక్కెరలు పులిసిపోయి, కడుపు ఉబ్బరం, గ్యాస్, అధిక తేన్పులు వంటి అసౌకర్యాలకు దారితీస్తాయి.

ఏ పండ్లు తినాలి? ముఖ్యంగా ఆపిల్స్, మామిడి పండ్లు, పుచ్చకాయల వంటి వాటిలో 'ఫ్రక్టోజ్' అనే సహజ చక్కెర ఎక్కువగా ఉంటుంది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.